7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...


తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

DOWNLOAD APP

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం



DOWNLOAD

www.viswamvoice.com/download

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 291 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ ఆదివారం 9 జూన్ 2024 పేజీలు : 12 వెల : 2/-

## పాఠక మిత్రులారా..

# ఇక సెలవ్..



- అక్షర శిల్పి రామోజీ కి ఘన నివాళి
- గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రామోజీరావు
- ఇటీవలే గుండె సంబంధిత వ్యాధుల కోసం స్టన్స్ వేసిన వైద్యులు
- మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తీవ్ర అస్వస్థత గురైన రామోజీరావు
- నానక్ గూడ లోని స్టార్ హాస్పిటల్‌కు తరలించిన సిబ్బంది..
- వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ 4. 50 గంటలకు మృతి
- వయస్సు రీత్య పలు ఆరోగ్య సమస్యలతో రామోజీరావు

*చెరుకూరి రామోజీరావు ఈనాడు మార్గదర్శి గ్రూపు సంస్థల అధినేత. తెలుగు దినపత్రిక ఈనాడుకు వ్యవస్థాపకుడు, ప్రధాన సంపాదకుడు, ప్రచురణ కర్త. మార్గదర్శి చిట్‌ఫండ్, ప్రియా ఫుడ్స్, కళాంజలి మొదలగు వ్యాపార సంస్థల అధినేత. రామోజీరావు స్థాపించిన రామోజీ గ్రూపు ఆధీనంలో ప్రపంచం లోనే అతిపెద్ద సినిమా స్టూడియో రామోజీ ఫిల్మ్ సిటీ ఉంది. 2016లో భారత ప్రభుత్వం అతనిని దేశ రెండో అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్‌తో సత్కరించింది.*


ఈనాడు
సంపుటి : 1 సంచిక : 1
విశాఖపట్నం 10–8–1974 శనివారం
...ట్టు కేలకు నిక్సన్ నిష్క్రమణ
...కి రాజీనామా యిస్తూ ఫోర్డ్ కు అధికారాల అప్పగింత
...త ప్రెసిడెంట్ చే బాధ్యతల స్వీకారం
కొత్త ప్రెసిడెంట్ గెరాల్డ్ ఫోర్డు

*ఈనాడు తొలి సంచిక*

**కుటుంబ నేపథ్యం ఇదీ :**

రామోజీరావు కృష్ణా జిల్లా పెదపారుపూడిలో 1936 నవంబరు 16న రైతుకుటుంబంలో జన్మించాడు. తల్లి వెంకటసుబ్బమ్మ, తండ్రి వెంకట సుబ్బారావు. రామోజీరావు పూర్వీకులు పామర్రు మండలంలోని పెరిశేపల్లి గ్రామానికి చెందినవారు. అతని తాత రామయ్య కుటుంబంతో పెరిశేపల్లి నుంచి పెదపారుపూడికి వలస వచ్చాడు. రామోజీరావు తాత మరణించిన 13 రోజులకు జన్మించాడు. దానితో అతని జ్ఞాపకార్థం తల్లిదండ్రులు రామయ్య అన్న పేరు పెట్టారు. ఇతనికన్నా ముందు ఇద్దరు అక్కలు ఉన్నారు. పెద్దక్క పేరు రాజ్యలక్ష్మి, చిన్నక్క పేరు రంగనాయకమ్మ.

**బాల్యం, విద్యాభ్యాసం, వివాహం (1937 – 1961) :**

ఇతని కుటుంబానిది శ్రీ వైష్ణవ నేపథ్యం. తల్లి చాలా భక్తిపరురాలు, ఆచారవంతురాలు కావడంతో చిన్నతనంలో ఇతనికీ భక్తి, శుచి అలవడింది. లేకలేక పుట్టిన మగసంతానం కావడంతో రామోజీని చాలా ముద్దుచేసేవారు. పెద్దక్క పెళ్ళిచేసుకుని వెళ్ళిపోయినా చిన్నక్క రంగనాయకమ్మతో సాన్నిహిత్యం ఉండేది. ఇంట్లో తల్లికి ఇంటిపనుల్లో, వంటలో సహాయం చేసే అలవాటూ ఉండేవి. రామయ్య అన్న తన పేరు నచ్చక ప్రాథమిక పాఠశాలలో చేరేప్పుడే స్వంతంగా "రామోజీ రావు" అన్న పేరును సృష్టించుకుని, తానే పెట్టుకున్నాడు. ఆ పేరే జీవితాంతమూ కొనసాగుతోంది. రామోజీరావు 1947లో గుడివాడలో పురపాలకోన్నత పాఠశాలలో 8వ తరగతిలో చేరాడు.

1957లో ఆరవ ఫారం అక్కడే పూర్తిచేసుకుని, గుడివాడ కళాశాలలో ఇంటర్, బీఎస్సీ చదివారు. 1961 ఆగస్టు 19న రామోజీరావుకు, పెనమలూరుకు చెందిన తాతినేని వెంకట సుబ్బయ్య, వాణీదేవిల రెండవ కుమార్తె రమాదేవితో వివాహం జరిగింది. రమాదేవి అసలు పేరు రమణమ్మ కాగా పెద్దలు పెట్టిన పేరు నచ్చక అలా మార్చుకుంది. రామోజీరావుతో భార్య వైపు బంధువుల్లో చిన్న బావమరిది తాతినేని వెంకట కృష్ణారావు మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థలో డైరెక్టరుగా, తోడల్లుడు ముసునూరు అప్పారావు ఈనాడు, డాల్ఫిన్స్ హొటల్స్ మాజీ ఎండీగా కలసి పనిచేశారు.

## మీడియా మొఘల్ రామోజీరావుకు ప్రముఖుల నివాళులు




రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి



ఈనాడు సంస్థల అధిపతి రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామమోహన రావు, ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు



ఏపీ వ్యాప్తంగా రామోజీరావుకి నివాళులర్పించాలని టీడీపీ నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధిష్టానం ఆదేశం. గ్రామ గ్రామాన సంతాప కార్యక్రమాలు నిర్వహించాలన్న టీడీపీ.





**పత్రికా రంగంపై రామోజీరావు చెరగని ముద్ర**

ఈనాడు అంటే సామాన్యుడి అక్షరం.. ఈనాడు అంటే విద్యా దీప్తి...ఇలా ఒకటేంటి 'ఈనాడు'ను ఎన్ని రకాలుగా కీర్తించినా తక్కువే. దాని వెనుక ఓ వ్యక్తి కృషి,తపన, పట్టుదల ఉన్నాయి. ఆయనే రామోజీరావు. అందుకే ఆయనను 'మీడియా మొఘల్'అని కీర్తిస్తారు. నేడు రామోజీరావు మరణించిన నేపథ్యంలో ఆయన ప్రస్థానంపై ఓ వ్యక్తి అభిమాని గీసిన కార్టూన్ ఇప్పుడు సెన్సేషనల్ అవుతోంది.



**రామోజీ ప్రభావం ఎప్పటికీ ఉంటుంది**

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సంతాపంవ్యక్తం చేశారు. "భారతీయ మీడియా రంగంలో అగ్రగామి, పద్మవిభూషణ్ రామోజీరావు మృతికి సంతాపం తెలియజేస్తున్నాను. జర్నలిజం, సినిమా, వినోద రంగంపై ఆయన ప్రభావం మరవలేనిది. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఫాలోవర్లకు నా ప్రగాఢ సానుభూతి" అని ట్వీట్ చేశారు. -రాహుల్



**రాజకీయాల్లో కింగ్ మేకర్ రామోజీరావు**

ఈనాడు గ్రూప్ ఛైర్మన్ రామోజీరావు మృతిపట్ల కోలీవుడ్ నటుడు రజనీకాంత్ సంతాపం తెలిపారు. "నా గురువు, శ్రేయోభిలాషి అయిన రామోజీరావు మరణవార్త వినిచాలా చాలా బాధపడ్డాను. ఆయన జర్నలిజం, సినిమా చరిత్ర సృష్టించారు. ఆయన నా జీవితానికి మార్గదర్శకుడు. ప్రేరణకలిగించిన వ్యక్తి. ఆయన ఆత్మకు శాంతికలగాలని ప్రార్థిస్తున్నాను.

\- రజనీకాంత్



**ఎన్టీఆర్‌తో రామోజీరావు అనుబంధం ప్రత్యేకం**

తెలుగు పత్రికారంగంలో మకుటంలేని మారాజుగా రామోజీరావు వెలుగొందారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడియోగా రామోజీ ఫిల్మ్‌సిటీని తెలుగునేలపై నెలకొల్పారు. ఆయన లేరనే వార్త ఆవేదనను కలిగిస్తోంది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ, కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

\- నందమూరి బాలకృష్ణ




**నేడు టాలీవుడ్‌బంద్**

రామోజీరావు మరణం చిత్రపరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పలువురు సినీ ప్రముఖులు ఆయన పార్థిదేహానికి నివాళులర్పించారు. చలన చిత్ర నిర్మాతల మండలి ఆయన మరణానికి సంతాపం తెలియజేస్తూ ఆదివారం చిత్ర పరిశ్రమ బంద్‌కు పిలుపునిచ్చింది.

# ఎడిటర్ వాయిస్

## మరో కుంభకోణం!

లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ వెలువడిన అనంతరం స్టాక్ మార్కెట్ పైకెగసి, వాస్తవ ఫలితాలొచ్చాక అమాంతం పడిపోవడంతో భారతీయ మదుపరులు దాదాపు 31 లక్షల కోట్ల రూపాయలు కోల్పోవడం మరో భారీ స్టాక్ కుంభకోణం. ఇదేదో ఆర్థిక కారణాలతో ఏవో సంస్థలు దివాలా తీయడం లేక స్టాక్ బ్రోకర్ల ఉదరగొట్టే ప్రచారం వల్లనో జరిగిందిగాక సాక్షాత్తూ దేశ ప్రధాని, హెూం మంత్రి చేసిన సూచనల మేరకే స్టాక్స్‌లో మదుపు చేసినందువల్ల ఇందులో కేంద్ర ప్రభుత్వ పెద్దల పాత్ర ప్రత్యక్షంగా ఉందన్నది నిర్వివాదాంశం. కాబట్టి ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో దర్యాప్తు జరిపించాలన్న పలువురి డిమాండ్ సమర్థనీయమే! దేశంలో ఇంతకుముందు కూడా కొన్ని స్టాక్ కుంభకోణాలు జరిగాయి కానీ దేశ అత్యున్నత పదవులనలంకరిం చిన పెద్దల ప్రత్యక్ష ప్రోత్సాహంతో జరిగినవి లేవు. అనేక విషయాల్లో ప్రత్యేకతను చాటుకున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ తమ విశ్వసనీయత కోల్పోవడం కూడా ఒక ముఖ్యమైన అంశం. కుట్ర పూరితంగానే ఎగ్జిట్ పోల్స్ ఇచ్చారన్న విమర్శ అన్ని సంస్థల విషయంలోనూ కరెక్టు కాకపోయినా వాటిని పదేపదే హెూరెత్తించిన కార్పొరేట్ మీడియా దుష్ట బుద్ధిని మాత్రం అందరూ అర్థం చేసుకోవడం అవసరం. గుజరాత్ అభివృద్ధి నమూనా అనీ నరేంద్ర మోడీ గొప్ప పరిపాలనాదక్షుడనీ వగైరా ఆకాశానికెత్తిన ప్రచారాలను వారు 2014 ఎన్నికల ముందునుంచీ చేస్తున్నదే! దీనినిబట్టి ప్రజలను వారు ఎంతలా తప్పుదారి పట్టిస్తున్నదీ అవగతం చేసుకోవచ్చు.

ఎన్నికల సందర్భంగా ప్రధాని, కేంద్ర హెూం మంత్రి, ఆర్థిక మంత్రి స్టాక్ మార్కెట్‌పై వ్యాఖ్యలు చేయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. స్టాక్ మార్కెట్ అత్యంత వేగంగా పెరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. హెూం మంత్రి మాట్లాడుతూ జూన్ 4న స్టాక్ మార్కెట్ ఎగిసిపడుతుందని, ఈలోగా మీరందరూ అందులో ఇన్వెస్ట్ చేయాలనీ కోరారు. ఆర్థిక మంత్రి కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. అసలు ప్రధాని, కేంద్ర మంత్రులు మదుపర్లకు ఎందుకు ఇలా పెట్టుబడులు పెట్టాలని సూచనలు చేశారన్నది పెద్ద ప్రశ్న. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టాలని సూచించడం వారి పనా? స్టాక్ వ్యవహారాల్లో అవకతవకలకు పాల్పడినందుకు సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న బిజినెస్ గ్రూప్‌నకు చెందిన ఒకే మీడియా సంస్థకు వారిద్దరూ ఎందుకు ఇంటర్వ్యూలు ఇచ్చారన్నది మరో ప్రశ్న. బిజెపికి, బూటకపు ఎగ్జిట్ పోల్స్ నిర్వాహకులకు, అలాగే ఎగ్జిట్ పోల్స్‌కు ఒక రోజు ముందు పెట్టుబడులు పెట్టి, ఐదు కోట్ల మంది భారత రిటైల్ ఇన్వెస్టర్లను పణంగా పెట్టి పెద్ద మొత్తంలో లాభాలు ఆర్జించిన విదేశీ ఇన్వెస్టర్లకు మధ్య గల సంబంధం ఏమిటన్నదీ తేలాలి. కేవలం ఆర్థిక అంశమే అయితే సెబి దర్యాప్తులో వాస్తవాలు తెలియవచ్చు. కాని రాజకీయ నేతల పాత్ర, దేశ విదేశీ ప్రభుత్వ నియంత్రిత వ్యవస్థల ప్రమేయం కలిగిన ఇటువంటి అంశంపై జెపిసి మాత్రమే అన్ని కోణాల్లో దర్యాప్తు చేయడం సాధ్యమవుతుంది. పదేళ్ల క్రితం అధికారానికి వచ్చాక తమ పాలనలో కార్పొరేట్లకు అందునా క్రోనీలకే లబ్ధి చేకూర్చిన మోడీ మూడోసారి అధికారం చేపట్టకముందే దేశ విదేశీ ద్రవ్య బేహారులకు దేశంలోని సాధారణ మదుపరుల సొమ్మును హారతిగా ఇచ్చారు. అయితే, ఇంతకు ముందరి రెండుసార్లు మాదిరిగా కాకుండా ఇప్పుడు బిజెపి సొంత మెజార్టీ కోల్పోయింది. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్- స్టాక్ మార్కెట్ కుంభకోణం పట్ల ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు గొంతెత్తాలి. తద్వారా సామాన్య మదుపరుల బాధ, ఆవేదనలకు ప్రతిస్పందించిన వారవుతారు. అంతేగాక ఒక ప్రెజర్ గ్రూపుగా కూడా ప్రజలు వారిని గుర్తిస్తారు. ఇది కేవలం ఒక రాజకీయ అంశం లేక పాలనాపరమైనది మాత్రమేగాక ప్రజల కష్టార్జితం కొల్లగొట్టిన ఉదంతం. అందుకనే రాజకీయ పార్టీలు ముఖ్యంగా తెలుగు దేశం, జనతాదళ్ తదితర ఎన్‌డిఎ మద్దతు పార్టీలు ప్రతిస్పందించాలి. ఇదేదో మదుపరుల సమస్యగా మాత్రమేగాక జనం




సొమ్ము కార్పొరేట్లు కొల్లగొట్టిన వ్యవహారం కనుక సమాజహితం కోరే శక్తులు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. అందుకు ప్రజలందరి మద్దతు అవసరం.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# అక్షరయోధుడు, అనితరసాధ్యుడు రామోజీరావు

క్రమశిక్షణకు పర్యాయపదంగా..
సమయపాలనకు పెట్టింది పేరుగా..
నీతి నిజాయితీలకు నిలువుటద్దంగా..
నిరాడంబరతే అలంకారంగా..



విజయసాధనే ఇంటిపేరుగా.. నిలిచిన వ్యక్తి ఎవరని ఏ తెలుగువాడిని అడిగినా ఠపీమని వచ్చే సమాధానం.. రామోజీరావు గారు! కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకట సుబ్బారావు, శ్రీమతి వెంకటసుబ్బమ్మ 'వరాలబిడ్డ'గా జన్మించి.. రుజువర్తన, అంకితభావం, దూరదృష్టి, పట్టుదల, ప్రవేశించిన ఏ రంగంలోనైనా ప్రథమస్థానం మనదేనన్న ఆత్మవిశ్వాసంతో శ్రమిస్తే.. ఎన్ని ఎత్తులకెదగవచ్చో, అనంత కాలచక్రమైనా చెరపలేనంతటి ఘన చరిత్రను సృష్టించవచ్చో చెప్పాలంటే ఛైర్మన్‌ని మించిన ఉదాహరణ మరి ఉండదు. ఏ పని చేసినా నలిగిన దారిలో కాకుండా కొత్త బాటలో సాగడం, 'విజన్'తో భవిష్యత్తు అవసరాలను ముందుగానే గుర్తించి అందుకు సమాయత్తమవడం, 'ఆకాశమే హద్దు'గా ఎప్పటికప్పుడు సమున్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు ప్రణాళికాబద్ధంగా శ్రమించడం, సిబ్బందిలో నిబిడీకృతమైన శక్తిసామర్థ్యాలను గుర్తించి వాటికి సానబెట్టి వారితోనే అద్భుతాలను సృజింపజేయడం.. మనందరి ప్రీతిపాత్రుడైన 'మహామనీషి'కి ఉగ్గుపాలతో పెట్టిన విద్య. అర్థ శతాబ్దానికి పైగా.. ప్రజాహితమే పరమార్థంగా, అందరి శ్రేయస్సే ధ్యేయంగా, విలువలకు కట్టుబడి సాగిన మనందరి మార్గదర్శకుడు అందర్నీ శోకంలో ముంచి అనంతలోకాలకు చేరిన మన రామోజీరావు గారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని కోరుకుంటున్నాము.



**ఇంటిపేరు తొలగింపు:** కులమతాలకు అతీతంగా ఆ మాటకొస్తే ప్రాంతం, రాష్ట్రమనే భావనలకూ దూరంగా, 'భారతీయుడి'గా మెలగాలని చిరుప్రాయంలోనే బలంగా భావించిన ఛైరన్ కులాన్ని సూచిస్తుందనే ఉద్దేశంతో త్యజించారు!

**సకల సద్గుణాభి రాముడు:** ఎవరిలోనైనా ఒక్క మంచి లక్షణమైనా ఉంటేనే అబ్బురంగా చెప్పుకునే ఈ రోజుల్లో పలు సద్గుణాలు మూర్తీ భవించిన వ్యక్తినేమంటాం..

రామోజీరావుని తప్ప!? స్వీయనియంత్రణ, పట్టుదల, క్రమశిక్షణ, ఇతరులకూ స్ఫూర్తిదాయకమైన జీవనశైలి, పొగడ్తలకు పొంగని వైనం, సమయపాలన, నీతినిజాయితీ, పక్కా ప్రణాళిక, సూక్ష్మాంశాలు సైతం తన దృష్టి దాటిపోనివ్వని కుశాగ్రబుద్ధి, నిశిత పరిశీలన, సాధనసంపత్తిని సంపూర్ణంగా వినియోగించుకోగలిగిన సమర్థత' .. వంటి ఉత్తమోత్తమ గుణాలతో తానెల్లప్పుడూ ధరించే శ్వేతవస్త్రాలతో పోటీ పడేంత స్వచ్ఛమైన మనస్సును కలిగి, మనిషంటే ఇలా ఉండాలని చాటారు!

**ఆర్థిక ఆలంబన.. 'మార్గదర్శి' :** ప్రజల భావి ఆర్థికావసరాలను తీర్చాలని, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించే అలవాటు, పొదుపు చేసే లక్షణాన్ని వారిలో పెంపొందించడం ద్వారా అనుకోని అవసరాలెదు రైతే దీటుగా ఎదుర్కొనేలా చేయాలనే సదుద్దేశంతో 26 సంవత్సరాల చిరుప్రాయంలోనే ఛైర్మన్ స్థాపించిన 'మార్గదర్శి' (1962, అక్టోబర్ 1) ఇన్నేళ్లలో ప్రజల నమ్మకమే నీరుగా, ఆరోగ్యకర వ్యాపార విలువలే పాదుగా ఎదిగి లక్షలాది కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వాన్ని ప్రసాదించింది.. సంతోషపుదివ్వెలను వెలిగించింది!

**శిఖరాగ్రాన :** ఆవిర్భవించినది లగాయతు దినదినప్రవర్ధ మానమవుతూ ప్రస్తుతం 'మార్గదర్శి' భారత దేశంలోనే అగ్రగామి చిట్ ఫండ్ కంపెనీగా నిలిచిందంటే ఛైర్మన్ దీక్షాదక్షతలు, విజనే కారణం!

**'మార్గదర్శి తోడుంటే ఆనందం మీవెంటే :** ఆవిర్భవించిన 49 ఏళ్లల్లో నిరంతరం ప్రగతి పథంలో సాగుతూ ప్రస్తుతం 103 శాఖలు, రూ.7200 కోట్ల వార్షిక బిజినెస్ టర్నోవర్, 4200 మందికి పైగా సిబ్బంది, 30 వేలమందికి పైగా ఏజంట్లతో దూసుకుపోతున్న 'మార్గదర్శి' ఒక్క మన రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, కర్ణాటకల్లోనూ వేళ్లూనుకుంది!


**విన్నామా.. కన్నామా :** కేవలం ఒక్క వ్యక్తిపై విశ్వాసంతో.. ఆయన ఆర్థిక క్రమశిక్షణపై ఉన్న అపార నమ్మకంతో ప్రజలు ఒకటీ రెండూ కాదు.. ఏకంగా రూ.2700 కోట్లను డిపాజిట్ చేయడం ప్రపంచంలోనే అత్యంత అరుదైన సంఘటన! జనబాహుళ్యం ఆయన పై పెంచుకున్న భరోసాకు నిలువెత్తు ప్రతీక!

**ఒకటో తారీఖునే వడ్డీ :** వేళ్లూనుకుపోయిన బ్రహ్మాండమైన సంస్థలు సైతం చెల్లించలేని విధంగా మదుపుదారు లకు వారు డిపాజిట్ చేసిన మొత్తాలపై వడ్డీని ఒకటో తేదీకల్లా ఠంచనుగా జమ చేసిన ఏకైక సంస్థ 'మార్గదర్శే'!

**నమ్మి చెడిన వారు లేరు :** రాష్ట్రాన్ని ఇష్టారాజ్యంగా దోచుకు తింటున్న తమ నిర్వాకాన్ని 'ఈనాడు' ఎండగట్టిందన్న ఆక్రోశంతో కొందరు మన సంస్థలను దెబ్బ తీసేందుకు ముమ్మరంగా యత్నిస్తున్న వేళ.. మనపై ఒక్కటంటే ఒక్కటైనా ఫిర్యాదు చేయించేందుకు కాళ్లకు బలపాలు కట్టు కుని మరీ కొందరు ఇంటింటికీ తిరిగి ఎన్నెన్నో రకాలుగా ప్రలోభ పెట్టినా, ప్రయాస పడినా ఒక్క రంటే ఒక్కరు కూడా 'మార్గదర్శి'కి వ్యతిరేకంగా ఫిర్యాదు చేయలేదు! కారణం.. ఛైర్మన్ గారి పై వారికి ఉన్న అచంచల విశ్వాసం!

**అపూర్వం.. అనితరసాధ్యం :** ప్రతికూల పరిస్థితుల్లో సైతం ప్రతి మదుపుదారుడికీ వారు సంస్థలో దాచుకున్న మొత్తాన్ని నయాపైసలతో సహా తిరిగి చెల్లించడం 'మార్గదర్శి'కి మాత్రమే సాధ్యమైంది! మనపై 'దాడి' జరుగుతున్నప్పటినుంచి చెల్లింపుల దశ ముగిసేవరకూ జరిగిన పరిణామాలన్నింటినీ ప్రపంచవ్యాప్తంగా పలువురు ఆర్థిక నిపుణులు ఆసక్తిగా గమనించారు.. ఏ చిన్న ఫిర్యాదుకూ ఆస్కారమివ్వని రీతిలో డిపాజిట్లన్నింటినీ తిరిగి చెల్లించిన విధానానికి హ్యాట్సాఫ్ పలికారు!

అసలైన రైతుబిడ్డ పొలాలనన్నీ హలాలదున్ని జాతి కడుపు నింపే రైతుకుటుంబంలో జన్మించిన ఛైర్మన్ గారు ఎంత ఎత్తుకెదిగినా మూలాలను మరచిపోలేదు. సరైన దిశానిర్దేశం లేని కర్షకలోకా నికి మార్గనిర్దేశకత్వం చేసేందుకు, మీకండగా 'నేనున్నాననే భరోసాను వారిలో కల్పించేందుకు ఆయన ప్రారంభించిన 'అన్నదాత (1-01-1969) రైతులోకానికి అందిస్తున్న సేవలు అవిరళం. అనన్యసామాన్యం! 'ఈనాడు'లో




సైతం 'రైతేరాజు' పేజీ ద్వారా కర్షకులకు ఉపయోగపడుతున్న తీరు బహుధా ప్రశంసనీయం!

**సుందర సముద్రతీరాన :** ఎగసిన 'డాల్ఫిన్' 1972లో విశాఖపట్నంలో అధునాతన వసతులతో ఈ హెూటల్‌ను నిర్మించడం ద్వారా ఆతిథ్యరం గంలోకి కూడా ప్రవేశించి, ఎప్పటికప్పుడు దీనిని ఆధునికీకరిస్తూ మేటి హెూటళ్లలో ఒకటిగా నిలిపారు!

'నిత్యం ఉషోదయంతో సత్యం నినదించుగాక' తెలుగు ప్రజలందరికీ తాజా వార్తలను వ్యావహారికభాషలో, వేకువజామునే అందించాలనే ఉద్దేశంతో 1974, ఆగస్టు 10న విశాఖలో ఊపిరి పోసుకున్న 'ఈనాడు'తో తెలుగు పత్రికారంగంలో నూతన శకం ఆరంభమైంది. 'సమాచార వెలుగు రేకలు'ను నలుదిశలా ప్రసరింపజేసి, అసిధారావ్రతంలా 'అక్షర యజ్ఞాన్ని' కొనసాగిస్తూ మన తెలుగుకలం విశిష్టతను విశ్వపత్రికా వినీలాకాశంలో రెపరెపలాడించిన ఘనత ఛైర్మన్ గారికే సొంతం!

**స్థానికతకు పెద్దపీట :** పత్రికలన్నీ రాజధాని నుంచి వెలువడే వార్తలు, కథనాలతో నిండి ఉన్న తరుణంలో స్థానిక వార్తలు, అంశాలకు ప్రాధాన్యమిచ్చి అసలైన పత్రికంటే ఇదీ అని చాటి, ప్రజాభిమానాన్ని విశేషంగా చూరగొన్న ఘనతా 'ఈనాడు'దే!

**ప్రత్యేక మార్కెటింగ్ బృందం.. మహాబలం :** మార్కెట్లో వేళ్లూనుకుని, ప్రజలకు మరింతగా చేరువ కావాలంటే ప్రత్యేక మార్కెటింగ్ సిబ్బంది ఉండాలని భావించి, 1974, ఆగస్టు 12న.. అంటే 'ఈనాడు'ను ప్రారంభించిన రెండు రోజులకే ఏర్పాటు చేసిన 'మార్గదర్శి మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎం.ఎం.పి.ఎల్)' అద్భుతాలు చేసి చూపింది.. మొట్టమొదటిసారిగా ఇంటింటికీ వెళ్లడం ద్వారా 'ఈనాడు'ను ఈ సిబ్బంది 'అందరి నేస్తం'గా మార్చారు. ఠంచనుగా వెళ్లేలా చూడడంతోపాటు చిన్నచిన్న ప్రకటనలనూ సేకరించడం ద్వారా ఈ వ్యవస్థ పత్రిక పురోభివృద్ధికి తోడ్పడిన తీరు ఆ తర్వాత ఎందరికో మార్గదర్శకమైంది!



**'విజయవాడ'తో 'జైత్రయాత్ర' ఆరంభం :** వెలువడిన తొలి రోజునుంచే తెలుగు వారి ఆదరాభిమానాలను విశేషంగా చూరగొన్న 'ఈనాడు' ప్రారంభమైన నాలుగేళ్లలో పే.. అంటే విజయవాడ యూనిట్ (1978 మే, 1న) మొదలవడంతోనే అత్యధిక సర్క్యులేషన్ కలిగిన తెలుగు పత్రికగా ఆవిర్భవించింది.. అప్పటినుంచి గత 33 ఏళ్లుగా అగ్రస్థానంలోనే కొనసాగుతోంది.. మధ్యలో ఎన్ని సవాళ్లెదురైనా సునాయాసంగా అధిగమించి అప్రతిహతంగా పురోగమిస్తూ, తెలుగువారి గుండెల్లో స్థిరంగా కొలువైంది! ప్రాంతీయ పత్రికల చరిత్రలోనే ప్రప్రథమంగా, జాతీయపత్రికలు సైతం అచ్చెరువొందేలా, కళ్లు మిరుమిట్లు గొలిపే 'సర్క్యులేషన్' సాధిస్తోంది! 'ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్ (ఏబీసీ)' ఈ ఏడాది జనవరి - జూన్ నివేదిక ప్రకారం 'ఈనాడు' సర్క్యులేషన్ 17,01,145. తెలుగు దినపత్రికల్లో 5 లక్షల, 10 లక్షల, 15 లక్షల సర్క్యులేషన్ మైలురాళ్లను దాటిన మొట్టమొదటి పత్రిక కూడా 'ఈనాడే'



**సుదీర్ఘకాలం.. ప్రధాన సంపాదకత్వం :** 'ఈనాడు' ప్రారంభమైంది మొదలు ఇప్పటివరకు అంటే 37 ఏళ్లకుపైగా ఛైర్మన్ ప్రధాన సంపాదకుడిగా కొనసాగుతుండడం కూడా విశేషమే! సునిశిత పరిశీలన, అపారావగాహన, సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనించడం, నిరంతర శ్రమ.. వంటి విశిష్ట లక్షణాలతో ఆయన పత్రికను ఎవరికీ అందనంత ఎత్తున నిలుపుతున్నారు!

**ఎక్కడికక్కడ.. ప్రచురణ :** తెలుగువారందరికీ తాజావార్తలను అందించేందుకు 23 ప్రచురణ కేంద్రాలనుంచి వెలువడుతున్న తొలి పత్రిక 'ఈనాడే! 18) ఇతర రాష్ట్రాల్లోనూ.. మనమే మొదలు రాష్ట్రంలోనే కాకుండా రాష్ట్రేతర ప్రాంతాల్లోని తెలుగువారికీ తాజా వార్తలందించేందుకు (2002, జూన్ 30) ఇతర రాష్ట్రాల్లో ప్రచురణ కేంద్రాలను ప్రారంభించిన తొట్టతొలి పత్రిక కూడా 'ఈనాడే!

**వార్తాసేకరణకు విస్తృత యంత్రాంగం :** 'న్యూస్టుడే అప్పటి వరకూ ఉన్న పత్రికలు వార్తా సేకరణకు ప్రధానంగా న్యూస్ ఏజన్సీలపై ఆధారపడేవి. స్వంత విలేకరులు అరకొరగా మాత్రమే ఉండేవారు. అయితే నిజమైన, నిష్పాక్షికమైన, తాజాదనంతో కూడిన, మనకు మాత్రమే స్వంతమైన వార్తలు, కథనాల కోసం ప్రత్యేక వార్తా సేకరణ వ్యవస్థ ఉండాలనే ఉద్దేశంతో 1980, ఆగస్టు 1న



ప్రారంభించిన 'న్యూస్టుడే' సాధించిన ఘనతలు ఎన్నెన్నో. సుశిక్షితులైన సిబ్బంది, తనకే సాధ్యమనిపించే వేగం, విలక్షణత్వం, నిజాయితీలతో ఈ వ్యవస్థ దశాబ్దాలుగా నిత్యం తన ఘనతను చాటుకుంటూనే ఉంటోంది.. ఒక్క 'ఈనాడు, ఈటీవీ'లకే కాకుండా ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లోని పత్రికలు, వార్తాసంస్థలకు సైతం న్యూస్ కంట్రిబ్యూట్ చేస్తోంది!

**క్రీడలకు అందలం :** సమాజంలో క్రీడలకు ఉన్న విశేష ప్రాధాన్యాన్ని గుర్తించి, 'ప్రత్యేక స్పోర్ట్స్ పేజీ'ని 1985లోనే ప్రారంభించిన తొలి తెలుగు దినపత్రిక 'ఈనాడే' అనంతరం ఇతర పత్రికలన్నీ దీనినే అనుసరించాయంటే ఈ పేజీ ఎంతగా విజయవంతమైందో తెలుస్తుంది!

**సంచలనాల.. సండే మ్యాగజైన్ :** అప్పటి వరకూ పత్రికలో ఒక భాగంగా వెలువడుతుండిన 'ఆదివారం అనుబంధానికి మరింత ప్రత్యేకతను సంతరింపజేసే లక్ష్యంతో 1988, ఫిబ్రవరి 28 నుంచి వెలువరిస్తున్న సండే మ్యాగజైన్' పాఠకలోకం విశేషాదరణను చూరగొంది. 'అభ్యుదయ రచనలు, ఆరోగ్యం, వింతలు- విశేషాలు, వ్యక్తిత్వ వికాసం, రాజకీయ పరిణామాలపై చురుక్కు- చమక్కు, నమ్మలేని నిజాలు..వంటి సంఖ్యాధిక విశిష్టతలతో ఆసాంతం చదివించే, దాచుకోవాలనిపించేంతటి ఉపయుక్త సమాచారంతో రూపొందే ఈ సండే మ్యాగజైన్' ఇంటిల్లిపాదినీ అలరిస్తోంది!


**మినీ ఎడిషన్లు.. మెగా ప్రకంపనలు :** అప్పటికే స్థానికతకు పెద్దపీట వేస్తున్నప్పటికీ ప్రజలతో మరింతగా మమేకమై, వారు 'ఈనాడు'ను ఇంకా ఇంకా అభిమానించేలా చేసేందుకు ఛైర్మన్ గారు ప్రత్యేకంగా డిజైన్ చేసిన జిల్లా పత్రికల కాన్సెప్ట్ దేశంలోనే వినూత్నం, విభిన్నం! ప్రారంభించిన (1989, జనవరి 26) నాటి నుంచే ఇవి సృష్టించిన సంచలనం అద్భుతం! 2009లో మొదలెట్టిన నియోజకవర్గ పేజీలూ మరో మేలుమలుపు!

## రామోజీ మృతికి కామన సంతాపం



మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:-అక్షర యోధుడు, ఈనాడు దిన పత్రిక వ్యవస్థాపకుడు రామోజీరావు అకాల మరణం పట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు తీవ్ర సంతాపం తెలిపారు. రామోజీ రావు చిన్న స్థాయి నుంచి ఎదిగి అనేక లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ముఖ్యంగా ఆసియా ఖండంలోనే గొప్ప సినిమా స్టూడియో నీ నిర్మించి వేలాది చిత్ర పరిశ్రమ లోని వివిధ విభాగాలను ఏర్పాటు చేసిన ఘనత రామోజీ రావు దని పేర్కొన్నారు. ఆయన మృతి తెలుగు ప్రజలకు తీరనదనీ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రామోజీ మృతి పట్ల కోన సంతాపం



మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:- ఈనాడు అధినేత రామోజీ రావు మృతి పట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజీపీ ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ సంతాపం ప్రకటించారు. ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమయం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందనీ పేర్కొన్నారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసమాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. వేలమందికి ఉద్యోగ, ఉఫాది కల్పించిన రామోజీరావుకు ఆత్మకు శాంతి కలగాలని ఆభగవంతుడ్ని కోరారు.

## రామోజీరావు మృతి పట్ల ఎమ్మార్పీఎస్ సంతాపం



మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:- ఈనాడు అధినేత రామోజీరావు మృతి పట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ధూళి జయరాజు సంతాపం వ్యక్తం చేశారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని నడిపి సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని నడుపుతున్న తమకు మీడియా పరంగా సాయం చేశారన్నారు. నేటి వరకు తమ గొంతు తమ సమస్య లపై మీడియా రూపంలో ఎంతో సహకారం అందించారని పేర్కొన్నారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు అకాల మరణం చెందడం పట్ల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంతాపం తెలిపింది.ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ రామోజీ మృతి బాధాకరమని పేర్కొన్నారు.

# జెకె సిటీ ఆధ్వర్యంలో వడ్డిగూడెం గ్రామస్తులకు త్రాగునీరు




**చింతూరు(వి. ఆర్ పురం)విశ్వం వాయిస్ న్యూస్:**
జె.కే.సి.టి ఆధ్వర్యంలో శనివారం విఆర్ పురం మండలం లోని వడ్డీ గూడెం గ్రామంలో జామాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జామాల్ ఖాన్ త్రాగునీరు కొరకు రూ 77,000 విలువగల రెండు మోటార్లను అందజేశారు. గోదావరి జలాలను రెండు మోటార్ల ద్వారా గ్రామస్తులకు త్రాగునీరు అందించేందుకు గాను మోటర్లను అంద చేయడం జరిగింది. గత మూడు రోజుల క్రితం వడ్డిగూడెం గ్రామంలో పర్యటించిన జమాల్ ఖాన్ను గ్రామస్తులు త్రాగునీటి ఇబ్బంది ఉందని త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరగా ఏమి కావాలో చెప్పవలసిందిగా ప్రజలను అడిగారు. గ్రామస్తులు రెండు మోటార్లు కావాలని కోరడం జరిగింది. అడిగినదే తడవుగా జమాల్ ఖాన్ మోటర్లు శనివారం అందజేస్తున్న అని చెప్పి చెప్పిన మాట ప్రకారం మోటర్లను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ జమాల్ ఖాన్ అన్నమాట నిలబెట్టుకున్నారని ఆయన మాటంటే శిలా శాసనములనే ఉంటుందని మాట తప్పని మనిషి అని అన్నారు. పేద బలహీన వర్గాలకు ప్రకృతి విపత్తుల బాధితులకు అగ్ని ప్రమాద బాధితులకు వరద బాధిత నిర్వాసితులకు కుల మత తారతమ్యం లేకుండా అందరికీ ఒకేలా సహాయ సహకారాలు అందించే గొప్ప గుణం ఉన్న మనిషి జమాల్ ఖాన్ అని అన్నారు. అనంతరం జమాల్ ఖాన్ మాట్లాడుతూ అల్లా కరుణించాడని తనకు సేవ చేసే మహాభాగ్యం కల్పించాడని పరులకు కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేసే శక్తి సామర్థ్యాలు ప్రసాదించాడని ఆ మేరకు తాను ఉడుత భక్తిగా తన వంతు సాయం చేస్తున్నానని తనను చూసి మరికొందరు స్ఫూర్తిగా మారి సాటి మనిషికి సహాయ గుణం కలగాలని ఈ సందర్భంగా తెలిపారు. దాహార్తిని తీర్చి నేనున్నానని భరోసా ఇచ్చిన జమాల్ ఖాన్ను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సెక్రటరీ ఎండి ఇమ్రాన్ ఖాన్, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, మండల కార్యదర్శి ఆచంట శ్రీనివాసరావు, సర్ఫరాజ్, సూఫీ, మాజీ సర్పంచ్ చింతూరు సోడి శ్రీనివాసరావు, ట్రస్ట్ సభ్యులు ఎస్కే, షాజహాన్, ఎస్ కే, రియాజ్, ఇంతియాజ్, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ స్నేహితులుండటం అదృష్టం



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
ఉత్తమ స్నేహితులు ఉండటం వలన బలమైన సామాజిక మద్దతుతో పాటు ఆత్మవిశ్వా సం, ఆనందం కలుగుతుందని డాక్టర్ అద్దాల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వ ర్యంలో జాతీయ ఉత్తమ స్నేహితుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారి జీవన విధానంలో ఎదురయ్యే బాధలను, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులను తొలగించడంలో స్నేహితులు ముందుంటారని డాక్టర్ అద్దాల తెలిపారు. విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకా యల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం స్నేహితులతో మెలగడం వలన జీవితకాలం పెరుగుతుం దన్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ స్నేహితులతో నిరంత రం మాట్లాడటం వలన మనసు ఉల్లాసంగా ఉంటుందని వెంక టేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ న్యాయవాదులు యనమల రామం, కొమ్మూరి శ్రీనివా స రావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, రేలంగి బాపిరాజు, పిల్లి నాగేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


# ఆరోగ్యం ఆటల్లోనే దాగి ఉంది
# క్రీడల్లో రాణించాలి పేరు ప్రతిష్టలు సాధించాలి

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ సభలో ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్




**చింతూరు( కూనవరం) విశ్వం వాయిస్ న్యూస్:**
ఆటల్లోనే ఆరోగ్యం దాగి ఉందని ప్రముఖ ఆయుర్వద వైద్యులు జమాల్ ఖాన్ అన్నారు. శనివారం కూనవరం మండలం పెదర్కోరు గ్రామంలో శ్రీ మంచంనగిరి పేరుతో క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటుచేసిన యువతకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ (జే.కే.సి.టి) ద్వారా టోర్నమెంట్ కు సంబంధించిన కిట్లను ప్రథమ ద్వితీయ పురస్కారాలను ట్రస్టు ద్వారా కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ యువత ఉద్దేశించి మాట్లాడుతూ నేటి కంప్యూటర్ కాలంలో మనిషి జీవితం కేవలం ధనార్జనకే పరిమితమై పోయిందని. గత కాలంలో పాఠశాలలో పాఠశాల పాఠాలతో పాటుగా మంచి ఆటలు కూడా ఉండేవని. ఆటలు క్రమేపీ కనుమరుగవుతూ ఆరోగ్యాన్ని దూరం అవుతూ అనేక రకాల రుగ్మతలకు నేటి యువత చేరిపోతుందని. దురలవాట్లు. చెడు వ్యసనాలకు లోనై యువత నిర్వీర్యం అవుతుందన్నారు. నేటి యువత రేపటి సమాజానికి దేశానికి వెన్నెముకగా ఉంటుందని యువతను కాపాడే బాధ్యత అందరిపై ఉందన్నారు. క్రీడల్లో ఆసక్తి కనబరుస్తూ విద్యలు ముందడుగు వేయాలన్నారు. అప్పుడే దేశానికి ఉన్న ఊరికి కన్నవారికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన వారు అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం టాస్ వేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీకే సిటీ ట్రస్ట్ కార్యదర్శి ఎండి.. ఇమ్రాన్ ఖాన్, నాయకులు ఎడవల్లి భాస్కర్, సూఫీ, అప్పారావు, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు షాజహాన్, ఎస్కే రియాజ్, ఇంతియాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదల సమయంలో
## చింతూరు ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి
## జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. కృష్ణా రావు



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
వచ్చే వర్షాకాలం గోదావరి వరదల సమయంలో చింతూరు ఏరియా ఆసుపత్రిలో ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా విద్యాధికారులు వైద్య సిబ్బంది పని చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. కృష్ణా రావు అన్నారు. శనివారం నాడు ఆయన చింతూరు ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద సమయంలో అత్యవసర మందులు ముందుగా జిల్లా డ్రగ్ స్టోర్ నుండి తెప్పించుకోవాలన్నారు. అలాగే అన్ని సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఆసుపత్రి పరిసరాలు కూడా శుభ్రం గా ఉంచాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమయంలోనైనా వైద్యులు వైద్య సిబ్బంది ఉండి వైద్య సేవలు అందించాలని సూపరింటెండెంట్ డా. ఎంవీ కోటిరెడ్డి కి సూచించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో ని క్యాజువాలి టి , ప్రసూతి వార్డు, పీ.ఎన్.సీ వార్డు, ఎస్ఎన్ సీయు యూనిట్ , డయాలసిస్ సెంటర్ పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో ని అన్ని రకాల రికార్డులను కూడా ఆయన పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎంవీ కోటిరెడ్డి , గైనకాలజిస్టులు డా. వై వీ రమణారావు, డా.శశికళ, జనరల్ మెడిసిన్ డా. ఎం సాయికిశోర్, ఆర్థోపెడిక్ డా. కౌషిక్ , ఇ.ఎన్ .టి వైద్యులు, డా.జ్యోతి ప్రియ భవానీ వైద్యాధికారులు డా.భరత్వాజ్ , డా. స్పందన హెడ్ నర్స్ కుమారి , డీ.సీ.హెచ్.ఎస్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ , బ్లడ్ బ్యాంక్ ఎల్.టి. రామశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు మృతికి సంతాపం తెలిపిన
## సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతికి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా పలివెల మాట్లాడుతూ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడు తున్న రామోజీరావు శుక్రవారం మధ్యాహ్నం తీవ్ర అస్వస్థతకు గురవడంతో నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారని పరిస్థితి విషమించడంతో తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విచారని రామోజీ మరణం చాలా బాధాకరమని,ఆయన భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడని వీరబాబు ఈ సందర్భంగా కొనియాడారు. రామోజీరావు మీడియాను ఎవరెస్టు శిఖరమంత ఎత్తుకు తీసుకెళ్లిన మహనీయుడని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని అలాగే చెరుకూరి రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పలివెల అన్నారు. రామోజీరావు మరణం మీడియా రంగానికి భారతీయ సినిమా ప్రపంచానికి తీరని లోటని అన్నారు. రామోజీరావు భారతదేశ అభివృద్ధి కోసం ఆయన చూపిన అంకిత భావం అపూర్వమని పలివెల ప్రశంసించారు. ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు (88) చిన్నతనం నుంచి విలక్షణ,సృజనాత్మకత ఉన్న వ్యక్తి అనీ మీడియా,సినీ రంగంలో,వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ చెరగని ముద్రవేసుకున్నారనీ ఎవ్వరికీ తలవంచని వ్యక్తిగా ఎన్నో విజయాలను సాధించారన్నారని పలివెల వీరబాబు అన్నారు.

# జక్కంపూడి చిన్ని మృతిపట్ల మాజీ ఎంపీ భరత్ దిగ్భ్రాంతి
## కుటుంబ సభ్యులను పరామర్శించిన భరత్, డాక్టర్ గూడూరి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
మాజీ మంత్రి దివంగత జక్కంపూడి రామ్మోహన్ రావు సోదరుడు జక్కంపూడి చిన్ని మృతిపట్ల రాజ మండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సమాచారం తెలియగానే శనివారం ఉదయం నగరంలోని నారాయణ పురం చిన్ని నివాసానికి వెళ్ళి ఆయన కుటుంబ సభ్యులను భరత్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైసీపీ నేత నక్కా శ్రీనగేష్ వెళ్ళి పరామర్శించారు. అదే సమయంలో అక్కడే ఉన్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జక్కంపూడి విజయలక్ష్మిని భరత్, వైసీపీ నాయకులు పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చిన్ని భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## సత్యనారాయణరాజు అకాల మృతి సంఘానికి తీరని లోటు
### నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు



**కాకినాడ,విశ్వంవాయిస్ న్యూస్:**
జిల్లా భట్రాజు సంఘా నికి గౌరవ సలహాదా రుగా విశిష్ట సేవలు అందించిన సత్యనారా యణరాజు అకాల మృతి సంఘానికి తీరని లోటని తూర్పుగోదావరి జిల్లా భట్రాజుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు,సేవారత్న లోలభట్టు శ్రీనివాసరాజు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కాకినాడ లో చుక్కన సత్యనారాయణరాజు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ కు, భట్రాజుల సంఘానికి ఎన్నో సేవలు అందించారని,యుటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమనేత, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘానేత, సిపిఎం సీనియర్ కళాకారుడు, మంచి స్నేహశీలి సత్యనారాయణరాజు అకాల మృతి తీరని లోటని ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా భట్రాజు సంఘ కార్యదర్శి చల్లగాలి వెంకటరామరాజు, సంయుక్త కార్యదర్శి భల్లం పరమహంసరాజు,కాకినాడ జిల్లా సంఘ అధ్యక్షుడు పెంటపాటి రామకృష్ణంరాజు, కార్యదర్శి వేదరాజు సూర్యనారాయణ రాజు,ఉపాధ్యక్షుడు మహిళా అధ్యక్షురాలు వి.శైలజ తదితరులు రాజు మృతదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఆవేశాలు, ఉద్వేగాలతో
# హింస చెలరేగే విధంగా ప్రవర్తించకండి
## రాజమండ్రి సౌత్ జోన్ డిఎస్పి అంబికా ప్రసాద్



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆవేశాలు, ఉద్వేగాలతో హింస చెలరేగే విధంగా ప్రవర్తించక, సంయమనం పాటించాలని రాజమండ్రి సౌత్ జోన్ డిఎస్పి ఎం అంబికా ప్రసాద్ అన్నారు. ఎన్నికల ఓట్లు లెక్కింపు అనంతర పరిణామాలలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో వర్గాల మధ్య విభేదాలు హింసాత్మక ఘటనలు సామాజిక మాధ్యమాలు, ఎలక్ట్రానిక్ మీడియాలో చూసే ఉంటారని, ఈ నేపథ్యంలో రాజమండ్రి సౌత్ జోన్ పరిధిలో ఉన్న టూ టౌన్ పోలీస్ స్టేషన్, ధవళేశ్వరం పోలీస్ స్టేషన్, కడియం పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రజలను సంయమనం పాటించాలని డిఎస్పి తెలిపారు. వేరే ప్రాంతం వారిని చూసి మన ప్రాంతంలో లేని కొత్త సంస్కృతిని, పోకడలకు పోయి అనవసరంగా వర్గాలను మధ్య చిచ్చు రేగే విధంగా ప్రవర్తించవద్దని, శాంతియుత వాతావరణానికి భంగం కలగనీయవద్దని ఆయన అన్నారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉంటాయి. చట్టపరిధిలో ఉన్న పరిష్కార మార్గాలను అనుసరించాలని, క్షణకావేశాలకుపోయి హింసా ప్రవృత్తికి పాల్పడవద్దని అన్నారు. చట్ట పరిధిలో అందరూ సమానమేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, రౌడీయిజం, దౌర్జన్యం వంటివి ఎవరు చేసినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంతమైన ఈ ప్రాంతంలో తమ మాటల ద్వారా చర్యల ద్వారా అనవసరమైన అలజడి సృష్టించినట్లయితే అటువంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటిలాగే అందరూ సహకరించాల్సిందిగా కోరారు.

# ధర్మానిదే విజయం..కూటమి గెలుపు శుభపరిణామం
### మహిళ సాధికారత సాధించాలంటే చంద్రబాబు తోనే సాధ్యం.
### ఎమ్మెల్యే గా ఆదిరెడ్డి శ్రీనివాసు గెలుపు రాజమండ్రి నగర అభివృద్ధికి గొప్ప మలుపు.
### నగర టీడీపి మహిళ నాయకురాలు కరణం లక్ష్మీనాయుడు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
ఎమ్మెల్యేగా ఆదిరెడ్డి శ్రీనివాసు గెలుపు రాజమండ్రి అభివృద్ధికి గొప్ప మలుపు అని తెలుగుదేశం పార్టీ నగర తెలుగు మహిళ విభాగం నాయకురాలు కరణం లక్ష్మీ నాయుడు అన్నారు.రాజమహేంద్రవరం స్థానిక 14వ వార్డ్ ఆంధ్రనగర్లో జై గణేష్ కమిటీ సభ్యురాలు కరణం లక్ష్మీ నాయుడు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయంసాధించిన సందర్భంగా కేకు కట్ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాలే విజయలక్ష్మి, కప్పల వెలుగుకుమారి, కూరాకుల తులసి, బోను ఈశ్వరి, ఈతలపాటి రవి, ఓఎన్జిసి మూర్తి, యర్రంశెట్టి కుమార్, బొట్ల సూర్యారావు, బంగారు నాగేశ్వరరావు, దంగేటి అన్నవరం హాజరయ్యారు.అనంతరం టీడీపీ మహిళా నాయకురాళ్ళు మాట్లాడుతూ ఆదిరెడ్డి వాసు గెలవడం రాజమండ్రి అభివృద్ధికి నాంది అని, ఆయనను అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించినందుకు నగర ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని,మహిళ సాధికారత సాధించాలని, సంక్షేమం పెరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బుడ్డిగ రాధా, సత్తిబాబు,భాషా,ఇస్మాయిల్, మీసాల నాగమణి,సత్య,లీల,మేరీ, ఇందిరా, సుంకర జయమ్మ, మీసాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వరకే రాజకీయాలు...

# ఇక దృష్టి అంతా అభివృద్ధి వైపే...

## విలక్షణ నేత వేగుళ్ల...





**మండపేట విశ్వం వాయిస్ న్యూస్:**

మండపేట నియోజక వర్గ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ది విలక్షణ మనస్తత్వం. ఇక్కడ ఐదేళ్లు ప్రతిపక్ష ఎమ్మెల్యే గా వున్నప్పుడు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. వ్యక్తిగత విమర్శలు సైతం లెక్కచేయకుండా పని చేశారు. ఈ నేపథ్యంలో తిరుగులేని మెజార్టీ తో విజయం అందిపుచ్చుకున్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని అనంతరం అభివృద్ధి వైపే తన దృష్టి అని చెప్పకనే చెప్పారు. రాష్ట్రం లో మిగిలిన చాలా నియోజకవర్గాల్లో ప్రతి కారం తో కూటమి ఉంటే దానికి భిన్నం గా మండపేట లో సామరస్య వాతావరణం కోసం ఆయన ముందగు వేశారు. కించిత్తు గర్వం లేకుండా అందరికీ తాను ఎమ్మెల్యే నే నని తన దృష్టి లో అందరూ సమానమే నని సంకేతాలు ఇస్తున్నారు.వేలాది మంది జనం ఆయన్ను అభినందించెందుకు వస్తున్నారు. అందరి నుండి దీవెనలు ఆశీర్వాదాలు అందుకుంటున్నారు. పూలు ఎక్కువగా వేయడం తో ఆయనకు ఎలర్జీ వచ్చింది.ఆయనప్పటి అభిమానులు తెస్తున్న దండలను చేత్తో తీసుకుని వారి తో సెల్ఫీ లు దిగుతున్నారు. ఇక శాలువాలు సంగతి చెప్పక్కర్లేదు.

**పాలనలో కలుపుకు పోతాం :** ఆయన టీ అపార్ట్మెంట్ ల వద్ద పరిశీలన కు వెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ రాము తో మాట్లాడుతూ యుద్ధప్రాతిపదికన పొదలు తొలగించాలని కోరారు. కాగా వైసిపి కి చెందిన చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి కి చెప్పి చేయాలన్నారు. ప్రథమ పౌరురాలు గా ఆమె కు గౌరవం ఇవ్వాలన్న ఉపదేశం చేశారు. మునిసిపల్ సాధారణ నిధులు ఖర్చు చేసే సందర్భం లో ఆమె కు ఖచ్చితంగా సమాచారం ఇచ్చి పనులు చేయలదేని ఆయన ఉద్దేశం.ప్రతిపక్ష పార్టీ అయినా ఆయన ఇచ్చిన గౌరవం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని ప్రజలు చెబుతున్నారు.ఈ క్రమంలో కమిషనర్ చైర్ పర్సన్ కు జరిగింది చెప్పారని తెలిసింది. దీంతో అంతె స్పూర్తి తో చైర్ పర్సన్ రాణి స్పందించారు. అభివృద్ధి విషయం లో అడ్డుపడే మనస్తత్వం తనది కాదని పేర్కొంటూ... అధికార పక్షం కు, ఎమ్మెల్యే వేగుళ్ల కు సహకరిస్తామని చెప్పినట్లు భోగట్టా. మండపేట అభివృద్ధి కి ఎక్కడా ఆటంకం లేకుండా పరిపాలన సాగుతుందని ప్రజలు భావిస్తున్నారు.ఎమ్మెల్యే వేగుళ్ల తొలి సారి ఎమ్మెల్యే అయిన 2009 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అపుడు కూడా వేగుళ్ల అప్పటి మంత్రులతో సాన్నిహిత్యం ఉండి నిధులు రాబట్టుకొనేవారు. 2005 లో మండపేట మునిసి పాలిటీ టిడిపి కైవసం చేసుకోగా అప్పటి ఎంపి జి వీ హర్ష కుమార్ తో సన్నిహితం గా ఉండి మునిసిపాలిటీ నీ అభివృద్ధి చేశారు. 2019 లో కూడా వైసిపి ప్రభుత్వం ఏర్పాటైంది. జోగేశ్వరరావు గెలుపొందారు. పిల్లి సుభాష్ చంద్ర బోస్ ఓడిపోయారు. అయినప్పటికీ ఆయన ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఎమ్మెల్యే వేగుళ్ల ఆయన తో కూడా సఖ్యం గా వుండేవారు. ఏదైనా సభ జరిగితే ఎమ్మెల్యే వేగుళ్ళ వచ్చే వరకు బోస్ వేచి ఉండి సభ అధ్యక్షత స్థానం వేగుళ్ల కి ఇచ్చేవారు.గౌరవం ఇద్దరు ఇచ్చి పుచ్చుకునే వారు.ఇప్పుడు ఎన్నికల ముందు రెండు పార్టీలు కాలు దువ్వుకున్నాయి. సవాళ్లు ప్రతి సవాళ్లు చోటు చేసుకున్నాయి.ఎన్నికలు ముగిశాయి. ఫలితాలు వచ్చాయి.విజేత గా జో నిలిచారు.ఇప్పుడు సమస్యలపై పోకస్ పెట్టారు.ఈ నేపథ్యంలో వైసిపి కి చెందిన చైర్ పర్సన్ రాణి కి ఆయన గౌరవం ఇవ్వడం సర్వత్రా చర్చనీయాంశం అయింది.

## జనసేనాని గెలుపు లో ద్వారపూడి మాజీ సర్పంచ్ మర్రెడ్డి కీలకం

### పిఠాపురం ఎన్నికల ఇన్‌ఛార్జ్ గా బాధ్యత నాగబాబుకు చేదోడు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**

రాష్ట్రంలో రాజకీయ చరిత్రను తిరగరాసి స్వయాన ప్రధాన మంత్రి మోడీతో తుఫాన్ అని పిలిపించుకున్న జనసేనని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గెలుపు వెనుక ఎందరో పగలు రాత్రి తేడా లేకుండా శ్రమించారు. జనసైనికులు అభిమానులు, వీర మహిళలు కార్యకర్తలు ఒకరేమిటి అందరూ సమిష్టిగా పిఠాపురంలో ఆయన విజయం కోసం చమటోడ్చారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికలకు సంబంధించి మండపేట మండలం ద్వారపూడి కి చెందిన మాజీ సర్పంచ్ మర్రెడ్డి శ్రీనివాసరావు పాత్ర ఎంతో కీలకం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మరెడ్డి శ్రీనివాస్ ద్వారపూడి సర్పంచ్ గా పనిచేశారు. ఆ గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. జనసేన ఆవిర్భావం నుంచి ఆ పార్టీలోకి చేరి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఉన్నత చదువు చార్టెడ్ అకౌంట్ పూర్తి చేసిన ఆయన హైదరాబాదులో పేరుందినా చార్టెడ్ అకౌంటెంట్ గా ఖ్యాతి అర్జించారు.అక్కడి పలువురు ప్రముఖులకు ఈప్పటికీ ఆయనే ఆడిటర్ గా వ్యవహరించడం విశేషం. మెగాస్టార్ చిరంజీవి సోదరుడు కొణిదెల నాగబాబుతో ఆయనకు సన్నిహిత్యం ఉంది. మర్రెడ్డి సతీమణి నాగబాబుకు బంధువు అవుతారు. ఈ నేపథ్యంలో మెగా కుటుంబంలో శ్రీనివాస్ కు ప్రత్యేక స్థానం ఉంది. మండపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గా వేగుళ్ల లీలా కృష్ణ ఉండడంతో మర్రెడ్డి శ్రీనివాసు ను ద్వారపూడి కి పక్కనే ఉన్న అనపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జిగా అప్పట్లో పవన్ నియమించారు. ఆయన అనపర్తి జనసేన ఇన్చార్జిగా కొనసాగుతూ ఉన్నారు. పిఠాపురం నుంచి పవన్ పోటీ చేసిన నేపథ్యంలో మర్రెడ్డి శ్రీనివాస్ ను పిఠాపురం నియోజకవర్గ జనసేన ఎన్నికల ఇన్చార్జిగా పార్టీ బాధ్యతలు అప్పగించింది. మరోవైపు నాగబాబుకు చేదోడు వాదోడుగా ఉంటూ ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాల నిర్వహణ ప్రచార షెడ్యూల్ వార్డులు గ్రామాల వారిగా రోజువారి ప్రగతి తదితర అంశాలన్నింటినీ పర్యవేక్షించేవారు. రాత్రి పగలు నిద్రాహారాలు మాని అక్కడే ఆయన జనసేన కోసం పనిచేశారు. మండు వేసవి సైతం ఆయన ఆక్కడ అలుపు లేకుండా పవన్ కళ్యాణ్ విజయంలో భాగస్వాములు అయ్యారు. దాదాపు 70 వేలకు పైగా మెజార్టీ సాధించడం వెనుక ఎందరో కార్యకర్తల అభిమానుల సైనికుల కష్టం దాగి ఉంది. ముఖ్యంగా ప్రజల అభిమానం యువత మద్దతు ఆయనకు లభించింది.తెర వెనుక ఉండి ఎందరో శ్రమ పడ్డారు. అందులో మర్రెడ్డి శ్రీనివాస్ ఒకరుగా చెప్పవచ్చు.దీంతో ద్వార పూడి లోని మర్రెడ్డి నివాసానికి జిల్లా వ్యాప్తంగా వున్న జన సైనికులు విచ్చేసి అభినందనలు తెలుపుతున్నాను.

## పి గన్నవరం

### ఎమ్మెల్యేను అభినందించిన ముస్లిం మైనార్టీలు




**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**

పి గన్నవరం నియోజవర్గం నుండి జనసేన కూటమి అభ్యర్థిగా ఎంపికైన గిడ్డి సత్యనారాయణ ను శనివారం రాష్ట్ర నూర్బాషా బీసీ ముస్లిం సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సుభాన్ నేతృత్వంలో మండపేట ముస్లిం మైనారిటీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి మెజార్టీతో గెలుపొందిన ఆయనను అభినందించారు. దుశ్శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సల్మాన్ హుస్సేన్, తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూర్ భాషా సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందులను కలిసి

### అభినందించిన ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘు నాయకులు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

ఇటువలే జరిగిన సార్వత్రిక అసెంబ్లీ ఎలక్షన్లో నిడదవోలు నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా ఎన్నికైన కందులు దుర్గేష్ ను రాజమండ్రి ఆయన నివాసంలో ఉదయం ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు కలిసి అభినందించారు.ఈ సంద ర్భంగా జిల్లా నాయకులు కోరుకొండ చిరంజీవి మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ,బీ.సి.లా అభివృద్ధికి పూర్తి సహకారం అందించవలసినదిగా కోరిన్నారు.ఆయనను కలిసిన వారిలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, ఉసురుమర్తి రామారావు,పాము బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన వేగుళ్ళ లీలాకృష్ణ



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ని ఉండవల్లి లోని చంద్రబాబు నాయుడు నివాసంలో మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మంగళగిరి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన సందర్భంగా నారా లోకేష్ కి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆంధ్రుల గొప్ప చారిత్రక విజయం

### ప్రజలు ఎన్డీఏ కూటమికి అధికారం కట్టబెట్టడం అభినందనీయం

### విజయం సాధించిన కూటమి ప్రజాప్రతినిధులకు రాష్ట ప్రజలకు శుభాకాంక్షలు

### టిడిపి కాకినాడ ఎస్సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి దారాయేసురత్నంల



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్:**

ఐదు కోట్ల మంది ఆంధ్ర ప్రజలు టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులకు గొప్ప విజయం అందించారని టిడిపి ఎస్.సీ.సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి (కాకినాడ),జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు దారా యేసురత్నం అన్నారు.గురువారం రాజమండ్రి దేవిచౌక్ లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి అధికారం కట్టబెట్టడం అభినందనీయమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని చెప్పి ప్రజల వద్దకు వస్తే 151 సీట్లు ఇచ్చి అధికారం కట్టబెడితే సామాన్యుడి నుంచి సంపన్న వర్గాల వరకు కష్టాలు పడ్డారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుకి అధికారం ఇవ్వడం పట్ల బాధ్యతగా భావిస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని ప్రతి నాయకుడు నెరవేర్చి,సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు.ఎన్నికలలో విజయం సాధించిన టిడిపి, జనసేన, బిజెపి ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి అధికారం ఇస్తే కళ్ళు నెత్తికెక్కి నాయకులు ప్రవర్తించారని, రాజశేఖర్ రెడ్డి కుమారుడు అని అధికారం కట్టబెట్టిన ప్రజలకు రాక్షస పాలన అందించారని అన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టి తో మంచి పాలను అందిస్తారని అన్నారు.రాష్ట్ర ప్రజలకు ఉచిత విద్య ,ఉచిత వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తే తమ కాళ్ళ మీద తమ నిలబడతారని అన్నారు. ప్రజలు ఎప్పుడు ఉచితల కోసం ఎగబడే వారు కాదని అన్నారు.అప్పులు చేసి బటన్ నొక్కడం ధ్యేయంగా జగన్ పాలన అందించారని అన్నారు. ఈ పాలను చూసి విసిగిపోయిన ప్రజలు తగిన తీర్పుతో గుణపాఠం చెప్పారని అన్నారు.జగన్ పాలనలో దళితులను అణగద్రొక్కారని అన్నారు. వారికి కేటాయించవలసిన సబ్ ప్లాన్ నిధులు ఇతర పథకాలకు దారి మళ్లించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మీద ఉన్న అంబేద్కర్ విదేశీ విద్యను సైతం తన పేరు మీద మార్చాడని అన్నారు. ఈ విషయం జగన్ దృష్టికి తీసుకెళ్లా మార్పు రాలేదని అన్నారు. దళిత బిడ్డలను గంజాయి, గుడుంబాలకు అలవాటు చేసి దళిత జాతిని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ఎస్సీల పథకాలు రద్దు చేసినవి తాను తిరిగి అమలు చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని అన్నారు. మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు.

## ద్వారంపూడి అనుచరుల ముఠాపై చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### అధికార దుర్వినియోగ చర్యలకు పాల్పడిన సి ఐ డి చీఫ్ సంజయ్, మాజీ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిలపై శాఖా పరమైన చర్యలకు ఆదేశించండి.

### తూర్పు గోదావరి జిల్లా గౌతమి సేవా ధళ్ చైర్మన్ బత్తుల మధుబాబు డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

రాజమండ్రి అర్బన్ మోరంపూడి లో గల అర్ ఎస్ నంబర్: 416/2బీ2, య : 15.53 ట్లు ఆస్తి పై విజయవాడ కు చెందిన భూ నేరగాడైన యెలుగుబంటీ హరిబాబు తో అప్పుడు రాజమండ్రి లో పని చేసిన రెవిన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ నుండి ద్వారంపూడి అనుచరులుగా పేరుగాంచిన (1)పివివి గోపాలకృష్ణ (తహసీల్దార్), (2)గొలుగూరి బాపిరాజు (రెడ్డి),(డిప్యుటీ తహసీల్దార్),(3) కె. రామకృష్ణ (సర్వే డిపార్ట్మెంట్),(4) గాబు శ్రీనివాస రెడ్డి (సర్వే డిపార్ట్మెంట్),(5)పి. కనకరావు (ప్రస్తుతం గన్నవరం సి ఐ ),(6) జి. చెన్నకేశవ రావు (సి ఐ),(7)ఆర్ రఘురామ్ (హెచ్ సి) లపై సి ఐ డి కేసులు న్యాయస్థానంలో విచారణ ఉన్నప్పటికీ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రోద్భలంతో సి.ఐ.డి.,ఏడిజి సంజయ్ ఆశీస్సులు తో వీరిని నేటికీ అరెస్ట్ కాకుండా కాపాడగలిగారు.100 కోట్లు విలువ చేసే ఈ భూ నేరం కేసు న్యాయస్థానం లో విచారణ కొనసాగుతున్నప్పటికి “ద్వారంపూడి” రాజకీయ ఒత్తిడితో మాజీ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి చేసి న్యాయస్థానంలో వున్న కేసును వీరిపై చర్యలు లేకుండా ఉపశమహరించు కునే విధంగా అనేక కుట్రలు చేసారు.వీరి కుట్రలను గమనించిన పిర్యాది దారుడు ఎప్పటికప్పుడు న్యాయ స్థానాన్ని ఆశ్రయించటం కారణంగా జవహర్ రెడ్డి , సంజయ్ ప్రయత్నాలు ఫలించటంలో జాప్యం జరిగింది .ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చే సరికి సి ఐ చిన్నకేశవ రావు ,తహసీల్దార్ గోపాలకృష్ణ గతంలో జరిగిన రాజమండ్రి పుష్కరాల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తో ఫోటోలు దిగినవి ఇప్పుడు తెలుగుదేశం పార్టి దిగువ శ్రేణి నేతలకు చూపించి భూ నేరం నుండి తప్పించుకునే ప్రయత్నాలు విస్తృతంగా సాగిస్తున్నట్టు తెలుస్తుంది .వీరు అంత ఈ ద్వారంపూడికి ఊడిగం చేసిన వారని ,పైన తెలిపిన అధికారుల చేత అనేక ఇబ్బందులకు గురై యున్నాము. నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నైనా ఈ దుర్మార్గపు భూ నేరగాళ్ళ పైన , వీరి భూ నేరాలకు కొమ్ము కాసిన ద్వారంపూడి గత ప్రభుత్వ ముఠా పైన చర్యలు తీసుకుని ప్రజా స్వామ్యాన్ని రక్షించ గలరని కోరుచున్నాము.

## రామోజీరావు మృతికి సంతాపం తెలిసిన అనుశ్రీ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

రామోజీ గ్రూప్స్ మరియు ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతికి జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ అత్తి ( అనుశ్రీ ) సత్యనారాయణ మరియు తూర్పుగోదావరి జిల్లా డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ సభ్యులు నివాళులు అర్పించారు. శనివారం ఉదయం అనుశ్రీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా అనుశ్రీ మాట్లాడుతూ ఈనాడు పత్రిక మరియు ఈటీవీ ఛానెల్ మాధ్యమాల ద్వారా విలువలతో కూడిన సేవలను మీడియా రంగంలో అందించారని తెలిపారు.రామోజీ ఫిలిం సిటీని నిర్మించి ప్రపంచ స్థాయి సినిమాల నిర్మాణాలకు వేదిక అందించడమే కాకుండా వేలాది మందికి ఉపాధి కల్పించారు అన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలుగుగాలని భగవంతున్ని ప్రార్థించారు. తూర్పుగోదావరి జిల్లా డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గౌరీ శంకర్. సెక్రటరీ విష్ణురాజు,వింటేజ్ ప్రసాద్, అన్నపూర్ణ రాజు,అంజేశ్వరరావు తదితరులు అంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

# శిలాఫలకాలను ధ్వంసం చేయవచ్చు..ప్రజల గుండెల్లో నుండి చేసిన అభివృద్ధి తొలగించలేరు..

మంచికి సహకరిస్తాం..చేయకుంటే నిలదీస్తాం
మా ప్రయాణం జగనన్నతోనే కేన్సిల్ అయిన మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ రీ శాంక్షన్ చేయించా..
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కొండంత అండగా ఉంటాం..
అయిదారు నెలల్లో చంద్రబాబు హామీల అమలు సత్తా తెలిసిపోతుంది..
శాంక్షన్ అయిన ఎఫ్ఓబీ, ఓఆర్ఆర్ పనుల బాధ్యత ఎంపీ పురందేశ్వరిదే..
మీడియా సమావేశంలో రాజమండ్రి మాజీ ఎంపీ భరత్.



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరాభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కష్టపడి పనిచేశాను..ప్రజా సంక్షేమానికి కృషి చేశా..అయినా వారి అభిమానాన్ని ఎందుకు పొందలేదనేది అర్థం కావడం లేదని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ మేము ప్రజల వెంటే ఉంటాం, ప్రభుత్వ పరంగా వారికి ఏమైనా న్యాయం జరగకుంటే పోరాడతామని అన్నారు. ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని చెప్పారు. శనివారం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాజమండ్రి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేసిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తో కలిసి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ ప్రజలు ఆశా జీవులని, తమ ప్రభుత్వం కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను టీడీపీ ప్రకటించడంతో సహజంగానే వాటికి ఆకర్షితులై ఓటు చేశారేమో అన్నారు. జగనన్న చేయగలగిందే చెబుతారు తప్పిస్తే పదవుల కోసం ఆశ చూపడం అలవాటు లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏ మేరకు సంక్షేమ పథకాలు అమలు చేస్తారనేది వచ్చే అయిదారు నెలల్లోనే తెలుస్తుందన్నారు. ఏదేమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేదలకు సక్రమంగా అందజేయకుంటే ప్రతిపక్ష పాత్ర పోషించి, లబ్ధిదారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. అలాగే తమకు ఓటు వేసిన ప్రజలకు, పార్టీ విజయానికి అహరహం శ్రమించిన పార్టీ శ్రేణులకు కొండంత అండగా ఎప్పుడూ ఉంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి చేస్తే అభినందిస్తామని, చేయకుంటే నిలదీస్తామని హెచ్చరించారు. తమ ప్రయాణం ఎప్పుడూ జగనన్నతోనే అని పాత్రికేయులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా మాజీ ఎంపీ భరత్ తెలిపారు. మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి టీడీపీ ఎంపీ మురళీమోహన్ హయాంలో శాంక్షన్ అయిందని, అయితే అది కేన్సిల్ కూడా అయిందని మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి రీ శాంక్షన్ చేయించానని చెప్పారు. ఎమ్మెల్యే వారి ప్రభుత్వ ఘనత అని చెప్పుకుంటే తనకు వచ్చే నష్టమేమీ లేదని, వాస్తవాలను చెరిపేయాలనే ఉద్దేశంతో శిలాఫలకాలు ధ్వంసం చేస్తే పోవన్నారు. ఎవరి హయాంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి శాంక్షన్ అయిందో, ఎవరి హయాంలో పనులు ప్రారంభమయ్యాయో నగర వాసులందరికీ తెలుసన్నారు. టీడీపీ శ్రేణులు గునపాలతో శిలాఫలకాన్ని ధ్వంసం చేయించి ..నాణ్యత లేని పనుల కారణంగా పడిపోయిందని ఎమ్మెల్యే అనడం ఆయన విచక్షణకే వదిలేస్తున్నాను అన్నారు. నగరంలో మరో నాలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు శాంక్షన్ చేయించానని, అదే మాదిరిగా ఔటర్ రింగ్ రోడ్ శాంక్షన్ అయిందని..ఈ పనుల బాధ్యత ఎంపీ పురందేశ్వరిదే అన్నారు. రాజమండ్రిలో ఎంపీగా ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు. పలు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి స్థలాలు శాంక్షన్ చేయించానని, నిర్మాణ బాధ్యత టీడీపీ పాలకులదే అన్నారు. రాజమండ్రి ముంపు సమస్య, గోదావరి ప్రక్షాళన చేయాల్సి ఉందన్నారు. అలాగే ఎన్నికల ప్రచారంలో కంబాల చెరువు, గ్లో గార్డెన్ కు టికెట్ లేకుండా ఫ్రీ ఎంట్రీ సదుపాయం కలగచేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, నెరవేర్చ మన్నారు. అలాగే టీడీపీ ఎన్నికల హామీలలో వాలంటీర్లకు వేతనాలు పెంచుతామని, రూ.4 వేలు పెన్షన్, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితమని, ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ అమ్మ ఒడి, ఆడ పిల్లలకు రూ.15 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..ఈ హామీలన్నీ నిలబెట్టుకోవాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉందన్నారు.

**ప్రత్యేక హోదా ముఖ్యం..** రాష్ట్ర విభజన హామీలలో ప్రధానమైన ఏపీకి ప్రత్యేక హోదా డిమాండ్ నెరవేర్చుకునే అసలైన సమయం, అవకాశం వచ్చిందని..ఈ విషయంలో టీడీపీ ఎటువంటి కృషి చేస్తుందో చూడాలన్నారు. టీడీపీ, జనసేన ఎంపీల మద్దతు ఇప్పుడు బీజేపీకి చాలా ముఖ్యమని, ఇటువంటి తరుణంలో ఏపీ రాష్ట్ర విభజన హామీల అమలుపై ప్రధానిపై వత్తిడి తెస్తే తప్పక సాధ్యమవుతుందని భరత్ అభిప్రాయపడ్డారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నిధులు..ఇలా చాలా ఉన్నాయన్నారు. చివరిగా ఈనాడు దినపత్రిక అధిపతి రామోజీరావు, దివంగత జక్కంపూడి రామ్మోహన్ రావు సోదరుడు జక్కంపూడి చిన్ని మృతికి మాజీ ఎంపీ భరత్ నివాళులర్పించారు. రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, డాక్టర్ గూడూరి, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు పాల్గొని మాట్లాడారు. రాజమండ్రి రాజకీయ చరిత్రలో భరత్ చేసిన అభివృద్ధి ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. పదవులు శాశ్వతం కాదని, భరత్ చేసిన అభివృద్ధిని ఎవరు ఎన్ని విధాల చెరిపేద్దామన్నా అది ఎవరి తరం కాదన్నారు. భరత్ రాజమండ్రిని అభివృద్ధిలో పరుగులు పెట్టించారని అన్నారు. పార్టీ కార్యకర్తలకు, తమని నమ్ముకున్న ప్రజలకు ఎప్పుడూ కొండంత అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎవరు రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని, సహనంగా ఉండాల్సిందిగా నాయకులు పార్టీ శ్రేణులను ఉద్దేశించి హితవు పలికారు.

## మెగా డీఎస్సీ వేసి 50 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

కూటమి విజయంపట్ల బీసీ సంక్షేమ సంఘం హర్షం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్దరించాలి,బీసీ స్టడీ సర్కిల్ అందుబాటులోకి తీసుకు రావాలి
కొత్త ప్రభుత్వానికి బీసీ సంఘం నాయకుల వినతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంపట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తంచేశారు.శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షుడు సానబోయిన రామారావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన బీసీలకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సంక్షేమానికి కూటమి ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలపట్ల ఆకర్షితులైన బీసీలంతా ఏకతాటిపై నిలిచి కూటమికి ఘన విజయం కట్టబెట్టారని సంతోషం వ్యక్తం చేశారు.ఇకనైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్దరించాలని కోరారు .గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గించడంవల్ల బీసీలు స్థానిక సంస్థల్లో సుమారు 16 వేల పదవులు కోల్పోయారని తెలిపారు.వెంటనే మెగా డీఎస్సీ వేసి 50 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, పోలీసు రిక్రూట్మెంట్ జరగాలని,బీసీ స్టడీ సర్కిల్ అందుబాటులోకి తీసుకు రావాలని సానబోయిన రామారావు కోరారు.బీసీ హాస్టళ్ళు అభివృద్ధి చేసి సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు.సంఘం నాయకుడు మేడిశెట్టి తాతబ్బాయి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం బీసీల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.జనసేన అధినేత పవన్ కల్యాణ్ చొరవతో కూటమి ఇంతటి ఘన విజయానికి కారణమయ్యారని కొనియాడారు.సంఘం ఉపాధ్యక్షుడు బత్తిన ప్రసాద్ మాట్లాడుతూ కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీల రక్షణకు బీసీ అట్రాసిటీ చట్టం తీసుకురావాలని కోరారు.మరో ఉపాధ్యక్షుడు యు.గంగాధర్ మాట్లాడుతూ కూటమిలోని చంద్రబాబు,పవన్ కల్యాణ్, దగ్గుబాటి పురంధేశ్వరి సంయుక్తంగా బీసీల సంక్షేమ పథకాలు మరిన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.సంఘం నాయకుడు బత్తిన ఏడుకొండలు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ అట్రాసిటీ చట్టం అమలు చేయాలని కోరారు.విలేకరుల సమావేశంలో సభ్యులు మట్టపర్తి సత్యనారాయణ,బి.సత్య వెంకటప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతిపట్ల ఎమ్మెల్యే వేగుళ్ళ సంతాపం.



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈనాడు,మార్గదర్శి,ఉషా కిరణ్ మూవీస్, రామోజీ ఫిలిం సిటీ సంస్థల అధినేత రామోజీరావు శనివారం ఉదయం స్వర్గస్తులు అయినారని తెలిసి సామజిక వేత్త రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వరరెడ్డి తన ప్రగాఢ సానుభూతిని రామోజీరావు కుటుంబ సభ్యులకు తెలియజేశారు.ఈ సందర్భంగా రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని చెబుతూ ఆయన ఒక యోధుడని అలుపు ఎరుగని శ్రమజీవిని సమర్థవంతమైన అడ్మినిస్ట్రేటర్ అని అలాగే ఎన్నో ఉన్నతమైన సంస్థలు స్థాపించి వాటిలో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన వ్యక్తి అని ఆయన ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లో తోడ్పాటుని అందించారని అన్నారు. మాతృభాష తెలుగు అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని వారి ఈనాడు పత్రికలో ప్రచురితమైన తెలుగు పదాలలో ఏ చిన్న దోషం వచ్చిన ఆయన వెంటనే ఆ ఉద్యోగులను పిలిచి సరి చేసేంతవరకు వదిలేవారు కాదని మరలా అటువంటి తప్పు జరగకుండా చూసేవారని అన్నారు.

## మహా మనిషి
### రామోజీరావు మరణం తీరని లోటు



**అంబాజీపేట ,విశ్వం వాయిస్ న్యూస్:** పత్రికా రంగంలో, నిజ జీవితంలో విలువలతో కూడిన జీవితాన్ని అందించిన మహా మనిషి రామోజీరావు లేరన్న వాస్తవం దిగ్భ్రాంతికి గురి చేసిందని అంబాజీ పేట మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు అన్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈనాడు గ్రూపు సంస్థల అధినేతగా, రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాతగా, తెలుగు భాషాభిమానిగా చెరుకూరి రామయ్య అలియాస్ రామోజీరావు అందరి హృదయాలలో చిరస్మరణీయులుగా ఉన్నారని అన్నారు. ఆయన మరణం తీరని లోటు అని అన్నారు. రామోజీరావు చిత్రపటానికి అంబాజీపేటలో పులమాలలు వేసి నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు . తెలుగు భాషా అభ్యున్నతికి విశేష కృషి చేసిన రామోజీరావు కీర్తి తెలుగు నేల ఉన్నంతకాలం విరజిల్లుతూనే ఉంటుందని అన్నారు.

## శబరి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో
### రామోజీరావుకి ఘన నివాళి



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఈనాడు సంస్థల అధినేత పత్రిక రంగాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అక్షర ధీరుడు చెరుకూరి రామోజీరావు కి చింతూరు శబరి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో క్లబ్ సభ్యులు ఆయనకి చిత్ర పటానికి ఘన నివాళి అర్పించి మౌనం పాటించారు..ఆయన ఆత్మకు శాంతి కలగాలని నివాళి అర్పించారు..ఆయన పత్రికా రంగం లో నూతన ఒరవడికి ఆద్యం పోసి తెలుగు పత్రికా రంగాన్ని ప్రపంచ స్థాయి లో గుర్తింపు వచ్చేలా చేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో శబరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు SKM జానీ,సత్య,ప్రేమ్ నాథ్,నరేష్ ,కుమార్,ములకలపల్లి రవీంద్రనాథ్,తమ్మిశెట్టి శ్రీను లు పాల్గొన్నారు..

# మోడీ,చంద్రబాబుకి
## ముహూర్త బలాలు కలసి వస్తాయా ..?

- ఖచ్చితమైన ఎగ్జిట్ పోల్స్, సర్వేలు, ముహూర్త బలాలు చెప్పిన గత అనుభవం
- మేడా శ్రీనివాస్..రాజకీయ విశ్లేషణ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** చంద్రబాబు రాజకీయ వ్యూహం ప్రకారం " జగన్" కు శాశ్వతం గా చెక్ పెట్టాలనుకుంటే "పవన్ కళ్యాణ్ "ను ప్రధాన ప్రతిపక్షం లో కూర్చోపెట్టె విధంగా ఆలోచన చేస్తారు. అప్పుడే చంద్రబాబు అనుకున్న మార్క్ రాజకీయాన్ని జయించగలరు.అవసరం అనుకుంటే చంద్రబాబు వ్యూహం లో ఒక భాగంగా కేంద్రం లో జనసేన కు ఒక కేంద్ర మంత్రి పదవిని ఇవ్వొచ్చును . అది కూడా పవన్ కళ్యాణ్ గట్టి పట్టును బట్టి మాత్రమే.. భవిష్యత్ లో పవన్ కళ్యాణ్ చేత పిఠాపురం నియోజకవర్గంకు రాజీనామా చేయించే ఆలోచన కూడా ప్రతిపాదన జరగొచ్చును . అది కూడా పవన్ కళ్యాణ్ కు రాజ్యసభ సీటు ఆఫర్ ఇచ్చి మాత్రమే నని చెప్పొచ్చును.మరో కోణంలో లో కూడా ఆలోచించి కాకినాడ ఎంపి తో రాజీనామా చేయించి ఆ స్థానంలో పవన్ కళ్యాణ్ తో పోటి చేయించవచ్చును (ఇది అంత కరెక్ట్ వ్యూహం కాక పోవొచ్చును ) జనసేన కు మంత్రి పదవులు పరంపర అంటు అనేక మీడియా కథనాల్లో ఇప్పటికే ప్రచారం జరుగుతున్న వాటిలో అవి ఊహగానాలుగానే భావించవలసి వస్తుంది. (ఏమాత్రం నిజం కాకపోవొచ్చును) బలహీనతలకు తలోగ్గి చంద్రబాబు ఇందుకు భిన్నంగా ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే కొన్ని ఇబ్బందులు తప్పకపోవొచ్చును. 5 ఏళ్ల ప్రభుత్వం సజావుగా నడపటం చంద్రబాబు కు అత్యంత కష్టం గానే గుర్తించాలి..ఇప్పటికి వున్న సమాచారం ప్రకారం 12 వ తేది ఉదయం 11-27 ని. ల ప్రాంతంలో ముఖ్యమంత్రి గా చంద్రబాబు పెట్టుకున్న ముహూర్తం అంత ఖచ్చితమైనది కాదు అని నా బావం,ఈ ముహూర్తం చంద్రబాబు కు అంత కలసి రాకపోవొచ్చును ..రేపు రాత్రి 7-15 ని. లకు మోదీ చేయుచున్న ప్రమాణం 2025, ఏప్రిల్, మే నెల వరకు అద్భుతం గా ఉంటుంది.ఏ స్థాయి పండితుడు అయినా నాతో విశ్లేషణకు సిద్దపడొచ్చును. ఇది నా ఛాలెంజ్..అని మేడా శ్రీనివాస్ విశ్లేషించారు.

## రామోజీరావు మృతికి డాక్టర్ టి.కే.విశ్వేశ్వర రెడ్డి సంతాపం..



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనాడు గ్రూప్ చైర్మన్ రామోజీ రావు మృతిపట్ల శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సంతాపం తెలియ జేశారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాల యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు స్వయం కృషితో ఎదిగిన గొప్ప దార్శనికుడని అన్నారు. సాధారణ వ్యక్తిగా ప్రారంభమైన ఆయన జీవితం నేడు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. తెలుగువాడి సత్తాను యావత్ ప్రపంచానికి చాటిచెప్పారని వెల్లడించారు. పలు రంగాల్లో వ్యాపారవేత్తగా, మీడియా సంస్థల వ్యవస్థాపకుడిగా ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, సాధనాల చక్రపాణి, అవసరాల వీర్రాజు, మల్లిపూడి గణేష్, చింతల శ్రీను, పిట్టా రాజు, పర్వతిన వీర్రాజు, చిట్టూరి ప్రసాద్, చుండ్రు సోమరాజు, గెడా శ్రీనివాస్, చేకూరి సూరిబాబు, తదితర్లు పాల్గొన్నారు.

## గొల్లపుంతలో కొనసాగుతున్న పనులు

### యుద్ధప్రాతిపదికన పొదలు తొలగింపు,పర్యవేక్షించిన కమిషనర్



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట గొల్లపుంత లో నిర్మించిన టీడ్కో అపార్ట్మెంట్లు వద్ద విపరీతం గా పెరిగిపోయిన చెత్త, పొదలను మునిసిపాలిటీ పారిశుధ్య కార్మికులు తొలగిస్తున్నారు. శుక్రవారం ఈ పనులు ఆరంభం కాగా శనివారం కొనసాగాయి.ఈ పనులను శనివారం పురపాలక సంఘం కమిషనర్ బి రాము పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ల ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. గృహ సముదాయాల వద్ద ఎటువంటి చెత్తాచెదారాలు లేకుండా పొదలు మొత్తం తొలగిస్తామన్నారు. మహిళా శక్తి సంఘాల ద్వారా ఇప్పటినుంచి ఇక్కడ చెత్తాచెదారాలు పెరిగిపోకుండా నిరంతరం వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఆయా అపార్ట్మెంట్ల వద్ద ఉన్న గృహస్థుల ఆధ్వర్యంలో వారి పరిసరాల్లో తుప్పలు పెరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.దీనికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ లావణ్య మున్సిపల్ డి ఈ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

### యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు పుష్కరకాలువ గట్టు నుండి

# తవ్వకాలు జరుగుతున్నా స్పందించని అధికారులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం అచ్చియ్య పాలెం గ్రామ సమీపంలో ఉన్న పుష్కర కాలువ గట్టునుండి మరియు చీపురుపల్లి గ్రామం నుండి పదుల సంఖ్యలో లారీల తోనూ,ట్రాక్టర్లతోనూ మట్టి మాఫియా చెలరేగుతోంది. వారు విదిల్చే కాసులకు ప్రభుత్వ అధికారులు కక్కుర్తి పడుతున్నారా అనే విమర్శలు ప్రజల నుండి వెలువెత్తుతున్నాయి. దీంతో మట్టిని అక్రమంగా తరలించే అక్రమార్కులకు బ్రేకులు వేసేవారే కనిపించడం లేదు. గత పది రోజుల నుండి పుష్కర కాలువ గట్టునుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నా సంబంధిత అధికారులు నోరు మెదపకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇటుకల బట్టీలలో వాడేందుకు,రియల్ఎస్టేట్ వెంచర్లలో రోడ్లు మరియు ల్యాండ్ ఫిలింగ్ వేసేందుకు ఈ మట్టి ఉపయోగ పడుతుండడంతో మట్టిని ఎక్కడ పడితే అక్కడ జేసీపీలతో తవ్వి లారీలతో,ట్రాక్టర్లతో తరలిస్తూ అక్రమార్కులు సొమ్ములు చేసుకుంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి అందులో వీఆర్వోలు, వీఆర్ఏలు,గ్రామ కార్యదర్శులు,పోలీసులు గ్రామస్థాయలోనే ఉంచినప్పటికీ మట్టి తవ్వకాలు మాత్రం బహిరంగంగా జరుగుతున్నప్పటికీ పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. అక్రమార్కులకు స్థానిక వైసీపీ నేతల అండదండలు ఉండడంతో ప్రభుత్వ సిబ్బంది కూడా ఇచ్చిన కాడికి పుచ్చుకొని తమకెందుకులే అన్నట్లు ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు బలంగానే వెలువెత్తుతున్నాయి. నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో రెవిన్యూ మండల అధికారులు ఎన్నికలు కాగానే తాము ఎలాగూ బదిలీ అవుతారు కాబట్టి ఈ సమయంలో ఇటువంటి పంచాయతీలు మనకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. కొందరు స్థానికులు చరవాణీల ద్వారా మండల అధికారులకు తెలియజేసినా తమకు ఎన్నికల విధులు ఉన్నాయంటూ ఫిర్యాదులను దాట వేస్తున్నారు. ఇదే అదునుగా తీసుకుని మట్టి మాఫియా రెచ్చిపోయి విచ్చలవిడిగా కొండ తిప్పల్లో మట్టిని అక్రమంగా తవ్వుతూ అమ్ము కుంటూ సొమ్ము చేసుకొంటోంది. పోలవరం ప్రాజెక్ట్ ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు నిద్రావస్తులో ఉన్నారా అంటే అది నిజమే అని చెప్పాలి. ఎందుకంటే ప్రభుత్వ భూముల్లో పుష్కర కాలువ గట్టునుండి మట్టి జెసిబిలతో తవ్వినా పట్టించుకోవడం లేదన్న వాదన వినిపిస్తోంది. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు గ్రామాల్లో ఏది జరిగినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే ఎలా అని పలువురు అంటున్నారు. గతంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం పుష్కర కాలువ ఏర్పాటుకై రైతులకు డబ్బులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. అలాగే కొంత మిగిలిన ప్రభుత్వ భూమిని నిరుపేద ప్రజలకు సీలింగ్ భూములుగా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. కాలువ ఏర్పాటులో ఉన్న గట్టును ఇప్పుడు అక్రమార్కులు ఎంచుకుని మట్టిని తవ్వి ఇష్టా రాజ్యంగా తీసుకుపోతున్నారు. గట్టును సరి చేస్తున్నామంటూ స్థానికులను నమ్మించే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. ప్రస్తుతం నూతన కూమిటీ ప్రభుత్వం ఏర్పడడంతో కొందరు జిల్లా అధికారులు,కూటమి నూతన ఎమ్మెల్యే,ఎంపీ నాయకులు ప్రమాణ స్వీకారం ఆ హడావిడిలో ఉండడంతో ఇదే అదునుగా చూసుకొని మట్టి మాఫియా చెలరేగిపోతుంది. చీపురుపల్లి నుండి సీతానగరం వరకు గల రోడ్డు అంతంత మాత్రమే ఉండడంతో ఈ మట్టి లారీల వలన రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పుష్కర కాలువ గట్టును తవ్విన లారీలు మితిమీరిన వేగంతో తోలుతుండటంతో ఉవ్వెత్తున మట్టి ఎగసిపడుతుండటంతో ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లో మట్టి పడుతుందని స్థానిక పంట పొలాల రైతులు అంటున్నారు. ఇప్పుడే నూతన ప్రభుత్వం పూర్తి బాధ్యతలు చేపట్టకుండానే ఈ మట్టి మాఫియా ఇలా చెలరేగిపోతుంటే తప్పనిసరిగా కూటమి అండదండలు తీసుకుని ఈ మట్టి మాఫియా పుష్కర కాలువ మట్టిని తొలగిస్తారేమో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### బొడ్డుకు పలువురు

## అభినందనలు సత్కారాలు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరిని పలువురు అభినందిస్తూ సత్కారాలు చేశారు. శనివారం బూరుగుపూడి గేటు వద్దఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించినందుకు గాను కోరుకొండ మండల యానిమేటర్లు, పలు డ్వాక్రా సంఘాల మహిళలు వెంకటరమణ చౌదరిని అభినందిస్తూ పూల బొకేలు అందచేసి సాల్వలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా తెదేపా నాయకులు తెలగంశెట్టి శ్రీనివాస్ కొండేటి ధర్మరాజు ఆధ్వర్యంలో మత్స్య శాఖ సొసైటీ సభ్యులు వెంకటరమణ చౌదరిని అభినందిస్తూ పూలమాలు వేసి సాల్వో ఘనంగా సత్కరించారు. పలు గ్రామాలకు చెందిన పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంకటరమణ చౌదరిని కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో యానిమేటర్లు వి నాగలక్ష్మి, ఎం జగదీశ్వరి, విజయ, కుమారి, లతా, తెలగంశెట్టి శ్రీనివాస్, కటకం చలం, కొండేటి ధర్మరాజు, గుండుపల్లి స్వామి, పులిదిండి వెంకన్న, వేట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### ఈనాడు గ్రూప్ చైర్మన్ రామోజీరావు మృతి

## పత్రిక రంగానికి తీరని లోటు

**కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్**



**కొత్తపేట ఆలమూరు,విశ్వం వాయిస్ న్యూస్.** తెలుగు పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న ఈనాడు గ్రూప్ చైర్మన్ చిలుకూరి రామోజీరావు మృతి పత్రిక రంగానికి తీరని లోటని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. రామోజీరావు మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన లేని తెలుగు పత్రిక రంగం ఊహించుకోవడమే కష్టంగా ఉందని ఆయన అన్నారు. రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు బండారు శ్రీనివాస్ సంతాపం తెలియజేశారు.

## పువ్వులు వద్దు... పుస్తకాలు ఇవ్వండి...

**విద్యార్థులకు ఉపయోగ పడతాయి**
**ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు**



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:-** మండపేట నియోజక వర్గ ఎమ్మెల్యే గా రికార్డు మెజార్టీ తో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు విజయం సాధించారు. మండపేట లోని ఆయన కార్యలయం కు ప్రతి రోజు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తండోప తండాలుగా తరలి వస్తున్నారు. వచ్చిన వారు పూలదండలు, బొకె లు పెద్ద ఎత్తున తెచ్చి ఎమ్మెల్యే ను అభినందిస్తున్నారు. వారి అభిమానం చాటుతున్నారు. మంచిదే. ఇలా పువ్వుల దండల వల్ల ఎమ్మెల్యే కు ఇటీవల ఎలర్జీ వచ్చింది. దీంతో ఆయన ఆ పువ్వుల దండల ను చేత్తో తీసుకుని అక్కడే పక్కన పెడుతున్నారు.అవి గుట్టలు గా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ను అభినందించడానికి వచ్చే వారు నోట్ బుక్స్ ఇస్తే అవి పేద విద్యార్థులకు ఇచ్చే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఒక్కో పువ్వుల దండ కనీసం చిన్నది రూ 100 లు వుంది. అదే వంద తో నాలుగు నోట్ బుక్స్ వస్తాయి. అవి విద్యార్థులకు పంపిణీ చేయాలి. ఇందులో ఎమ్మెల్యే ను అభినందించడం తో బాటు పేద విద్యార్థులకు నోట్స్ పుస్తకాలు అందించిన వారు అవుతారని కొందరు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### కోయ పూర్భంతోనే

## సంస్కృతి సాంప్రదాయాలు, హక్కులు కాపాడబడతాయి

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేష్**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు సంతపాకల గ్రౌండ్‌లో కోయ పూర్భం మొదటి సదస్సును నిర్వహించడం జరిగింది. ఆదివాసీ సంక్షేమ పరిసత్, కోయ, గోండి ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 5వ షెడ్యూల్ ప్రాంతాలలోని గ్రామాలలో పూజార్లు, ఏపార్లు, పిన పెద్దలు నాయకత్వంలోనే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం వస్తుందని ఆదివాసులకు నమ్మకం ఉందని దేశానికి కూడా ఆదివాసీ గ్రామాలు పట్టుకొమ్మలని వీటి ద్వారానే సమాజం సమతా స్థితిలో ఉంటుందని ఏజన్సీ ఏరియాలో పూజార్లకు, ఏపార్లకు గౌరవ వేతనాన్ని రూ. 5వేలు దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి గానీ, గిరిజన సంక్షేమ శాఖ నుండి ఇవ్వాలని అన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజన సాంస్కృతి సంప్రదాయాలను కాపాడే పూజార్లకు, ఏపార్లకు ప్రత్యేక భవనాన్ని కేటాయించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేష్ కోరారు. నిరుద్యోగులకు ఏజన్సీలో ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం తేవాలని, ముంపు మండలాలు అన్నింటిని కలిపి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిసత్, కోయ, గోండి ధర్మ పరిరక్షణ సమితి కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. సంవత్సరానికి మూడు సార్లు డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వ హించుకోవాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల నుండి పూజార్లు తుర్రం రాజయ్య, ఉయిక రాజులు, దుమ్మిరి బ్రహ్మయ్య, కలుముల కన్నయ్య, కౌలురి రాజులు, ఊకే బాబు, పులి వీరయ్య, సున్నం కన్నయ్య, గొంది శ్రీను, కౌలూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఖ్యాతిని వెలుగెత్తి చాటిన మహోన్నత వ్యక్తి రామోజీ

**రామోజీకి తెదేపా శ్రేణులు ఘన నివాళి**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుజాతి జాతిఖ్యాతిని వెలుగెత్తి చాటిన తెలుగుజాతిరత్నం రామోజీ రావు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు(85) నేలకొరకడం చాలా బాధాకరమని రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెదేపా కార్యాలయంలో బొడ్డు ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ రామోజీరావు ఏ రంగంలో అడుగిడిన ప్రజా శ్రేయసే పరమావధిగా పనిచేసి తెలుగుజాతి గౌరవాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. పత్రికా రంగం, సినీ రంగం, వివిధ వ్యాపార సంస్థలు స్థాపించి ఎందరినో ఆయా రంగంలో మంచి నిపుణులుగా తయారుచేసి సుమారు 40 వేల కుటుంబాలకు జీవన ఉపాధి కల్పించిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు. తెదేపా నాయకుడు తనకాల నాగేశ్వరరావు మాట్లాడుతూ పత్రికా రంగంతో పాటు వివిధ రంగాలలో ప్రజా శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని నిజాన్ని నిర్భయంగా వెలుగెత్తి చాటేవాడన్నారు. కంటే నాగ కేశవరావు మాట్లాడుతూ 1936 సంవత్సరంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించి అనేక రంగాల్లో అంచలంచలుగా ఎదుగుతూ తెలుగుజాతి కీర్తిని దశ దిశల వ్యాపించిన మహానుభావుడుగా కొనియాడారు. రామోజీరావును వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన మొక్కవోని దీక్షతో వెనకడుగు వేయకుండా నిజాన్ని నిర్భయంగా వెలుగెత్తి చాటి జగన్ ప్రభుత్వాన్ని ముచ్చమటలు పట్టించాడన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కంటే గణపతి, మార్ని రాము, అడపా వీరబాబు, మార్ని బుజ్జి, గంగిశెట్టి చంటిబాబు, నూనె వెంకన్న,కొల్లం రత్నం, బుద్ధ బాపూజీ పలువురు తెదేపా నాయకులు తదితరులు. పాల్గొన్నారు.

## 98 వారమూ నిర్విఘ్నంగా

# అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు కలిపి పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హెూల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 89 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11- 2 గంటల మధ్య మొత్తం 650 మందికి అన్నదానం చేసారు. భారీగా ఎండలు కాస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ అన్నదాన సేవా కార్యక్రమంలో ఆహార వడ్డనలో స్వచ్ఛంద సేవలను అందించిన వారిని జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులైన వారు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

## విశ్రాంత ఉద్యోగులు సమావేశం



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:-** మండపేట విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం శనివారం నిర్వహించారు. మండపేట శ్రీ రామ హిందూ మునిసిపల్ స్కూల్ లో దేవళ్ళ సత్యనారాయణ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పెంకే గోవిందరావు పెన్షనర్స్ ఆదాయ పన్ను తదితర అంశాలు వివరించారు.వల్లూరి దొరకయ్య, పర్వతిని భాస్కరరావు , విపర్తి విశ్వాసరావు ,గెడా శ్రీనివాస్ లు ప్రసంగించారు.విశ్రాంత ఉద్యోగులు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ,కాబోయే ముఖమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,కాబోయే ప్రధాని మోడీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈనాడు అధినేత జర్నలిస్ట్ పితామహుడు రామోజీరావు మృతి కి సంఘ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 2 నిముసాలు మౌనం పాటించారు.

## హెల్త్ వాయిస్

### కాలేయ ఆరోగ్యానికి
# ముల్లంగి మంచిదేనా?



కాలేయ ఆరోగ్యానికి ముల్లంగి తింటే మంచిదా? కాదా అని చాలామంది సందేహిస్తుం టారు. కొంతమంది అసలు ఈ ముల్లంగిని తినడానికే ఇష్టపడరు. మరి ముల్లంగిని మిస్‌కాకుండా తింటే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనా లున్నాయి అని వైద్యులు చెబుతున్నారు. కాలేయ ఆరోగ్యానికి ముల్లంగి ఎంతో సహాయపడుతుంది. ముల్లంగిలో ఉండే గ్లూకోసినోలేట్స్ వంటి సమ్మేళనాలు కాలేయ ప్రక్రియలలో సహాయపడ తాయి. ముల్లంగిలో యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. అలాగే విటమిన్ సి కూడా ఎక్కువగా ఉంటుంది. ముల్లంగి సూప్ లేదా జ్యూస్‌ని తాగితే.. కాలేయ కణాలను రక్షించడంలో సహాయపడు తుంది. కాలేయ కణాల పునరుత్పత్తిని పెంచు తుంది. ముల్లంగిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. కాలేయ ఆరోగ్యానికి బరువు చాలా కీలకం. ఆరోగ్యకరమైన బరువును నిర్వహించ డానికి ముల్లంగి ఎంతగానో సహాయపడుతుంది. ముల్లంగిని ఆహారంలో భాగం చేసుకుంటే కాలేయ ఆరోగ్యం మెరుగుతుపడుతుంది. రక్త ప్రవాహంలో టాక్సిన్స్ వడపోత ప్రక్రియలో ముల్లంగి సహాయపడుతుంది. ముల్లంగిలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలను అందిస్తుంది. ఇవి కాలేయ ఆరోగ్యానికి పరోక్షంగా తోడ్పాటునందిస్తాయని న్యూట్రీషియన్లు చెబుతున్నారు.

# మునగాకుతో ఆరోగ్య ప్రయోజనాలు మెండు



మునాగాకు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మునగాకు ఎంతో మేలు చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. మునగాకులో విటమిన్ సి మెండుగా ఉంటుంది. అలాగే వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ వ్యాధులను తగ్గించడంలో సహాయపడతాయి. మునగాకుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియ పనితీరును మెరుగుపరుస్తుంది. డయాబెటిక్స్ మునగాకు ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. మునగాకులోని ఫైబర్ రక్తంలోని చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు. మునగాకులో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపు సమస్యల్ని తగ్గిస్తుంది. మునగాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరుపై ప్రభావవంతంగా పనిచేస్తాయి. అలాగే కాలేయ పనితీరుకు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని కొన్ని అధ్యయనాలు కూడా తెలిపాయి.- మునగాకు క్యాన్సర్ వ్యాధిని నయం చేయగలవని వైద్యులు చెబుతున్నారు.

# ఏడు అలవాట్లు.. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయ్

మీకు ఈ ఏడు అలవాట్లు గనుక ఉంటే.. క్యాన్సర్ ప్రమాద శాతం చాలా తక్కువగా ఉంటుందని తాజా అధ్యయనాలు వెల్లడించాయి. మన జీవన శైలిలో ఈ ఏడు అలవాట్ల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుందని బిఎంసి మెడిసన్ జర్నల్‌లో ప్రచురించబడిన తాజా అధ్యయనం పేర్కొంది. లండన్‌లోని ఐదు లక్షల మంది అలవాట్లను పరిశోధకులు పరిశీలించారు. వారి ఆరోగ్య అలవాట్లు క్యాన్సర్ వ్యాధిని పెంచేలా ఉన్నాయా? తగ్గించేలా ఉన్నాయా? అనే వాటిపై పరిశోధన జరిగింది. మరి ఆ ఏడు అలవాట్లు ఏంటంటే..!

**ఆరోగ్యకరమైన బరువు :** వయసుకు తగ్గట్టుగా.. ఆరోగ్యకరమైన బరువును కలిగి ఉండాలి.

**వ్యాయామం :** ప్రతిరోజూ వ్యాయామం చేయాలి. శారీరక శ్రమ తప్పనిసరి. వారంలో కనీసం 5 నుండి 10 గంటలైనా వ్యాయామం చేయాలి.

**తృణధాన్యాలు :** రోజువారీ తీసుకునే ఆహారంలో తృణధాన్యాలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి. పండ్లు, కూరగాయలు, బీన్స్ వంటివి అధికంగా తీసుకోవాలి. రోజుకి కనీసం 30 గ్రాముల ఫైబర్ తీసుకోవాలి.

**ఫాస్ట్ ఫుడ్స్ :** రోజులో ఫాస్ట్ ఫుడ్స్, పిజ్జాలు, బర్గర్లు వంటివి పరిమితంగా తీసుకోవాలి.

**మాంసం :** వారానికి అరకేజి కంటే తక్కువగానే మాంసాన్ని తినాలి.




**కూల్‌డ్రింక్స్ :** కూల్‌డ్రింక్స్‌కి దూరంగా ఉంటే ఆరోగ్యానికి మంచిది.

**మద్యం సేవించకూడదు :** మద్యం సేవించకూడదు. ఒకవేళ డ్రింక్ చేసినా.. వారానికి 14 గ్లాసుల కంటే తక్కువగా డ్రింక్ చేయాలి.


ప్రొస్టేట్, రొమ్ము, కొలొరెక్టల్, ఊపిరితిత్తులు, గర్భాశయం, కాలేయం, ప్యాంక్రియాటిక్, కడుపు, అన్నవాహిక, తల, మెడ, అండాశయం, మూత్రాశయం, పిత్తాశయం వంటి క్యాన్సర్లలో ఈ ఏడు అలవాట్ల వల్ల 7 శాతం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు అని పరిశోధకులు కనుగొన్నారు. క్యాన్సర్ నివారణా సిఫారసులను వీలైనంత ఎక్కువమంది అనుసరించాలని, వాటిని లక్ష్యంగా పెట్టుకోవాలని న్యూకాజిల్ యూనివర్సిటీకి చెందిన హ్యూమన్ న్యూట్రిషన్ రీసెర్చ్ సెంటర్‌లోని రీసెర్చ్ అసోసియేట్ ఫియోనా మాల్కమ్‌సన్ తెలిపారు.

### దానిమ్మ గింజలు తింటే..
# బరువు తగ్గుతారా?



దానిమ్మ గింజలు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుంటాయని వైద్యులు చెబుతున్నారు. వీటిల్లో మినరల్స్, విటమిన్స్, యాంటీఆక్సిడెంట్స్ ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ముఖ్యంగా అధిక బరువుతో బాధపడేవారు దానిమ్మ గింజలు తింటే.. బరువు తగ్గే అవకాశం ఉందని వైద్యులు సలహా ఇస్తున్నారు. దాన్నిమ్మలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ప్రతిరోజూ ఉదయం టిఫిన్ తిన్న తర్వాత నాలుగు టేబుల్ స్పూన్ల దానిమ్మ గింజల్ని తింటే క్రమంగా బరువు తగ్గే అవకాశం ఉందని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# ఆరోగ్యానికి మేలు చేసే తృణధాన్యాలు



తృణధాన్యాలు ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. తృణధాన్యాలతో చేసే పదార్థాల్ని ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

**రాగులు :** రాగుల్లో ఎక్కువ క్యాల్షియం, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. చలికాలంలో అజీర్తి సమస్యలతో ఎక్కువమంది బాధపడతారు. అలాంటివారు రాగితో చేసే రోటీలు, గంజి, సూప్స్ వంటివి తీసుకుంటే మంచిది.

**సజ్జలు :** సజ్జల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. అలాగే మెగ్నీషియం కూడా ఎక్కువే ఉంటుంది. చలికాలంలో సజ్జలతో తయారుచేసిన రోటీలు, కిచిడి వంటివి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. జొన్నలు : జొన్నల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఈ కాలంలో జొన్నలతో చేసే రొట్టెలు, ఉప్మా, జావ వంటివి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. ఇవి రిగనిరోధకశక్తిని పెంచుతాయి. ఇవే కాకుండా కొర్రలు వంటివి కూడా ఆరోగ్యానికి మంచిదని వైద్యులు చెబుతున్నారు.

# తరలిపోయిన రూ.14,794 కోట్ల ఎఫ్‌పిఐలు



దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పోర్టుపోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) భారీగా ఈక్విటీలను తరలించుకు పోయారు. గడిచిన ఒక్క వారంలోనే రూ.14,794 కోట్ల విలువ చేసే ఈక్విటీలను విక్రయించారు. 2024లో ఇప్పటి వరకు రూ.38,158 కోట్ల షేర్లను కొనుగోళ్లు చేశారు. గడిచిన ఏప్రిల్, మే, జూన్‌లో ఇప్పటి వరకు రూ.34,257 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ ఇన్వెస్టర్లు పెట్టుబడులకు మొగ్గు చూపుతున్న తరుణంలోనూ విదేశీ ఇన్వెస్టర్లకు భారత మార్కెట్లపై విశ్వాసం సన్నగిల్లడం గమనార్హం. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.23,363 కోట్ల ఎఫ్‌ఐఐలు తరలిపోయాయని జియోజిట్ ఫైనాన్సియల్ సర్వీసెస్ స్ట్రాటజీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ వికె విజరు కుమార్ తెలిపారు. చైనాలోని స్టాక్స్ చౌకగా ఉండటంతో చైనా ఎక్స్చేంజీలోని సూచీలపై విదేశీ ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారని అన్నారు.

# సామ్‌సంగ్ నుంచి స్మార్ట్ మానిటర్స్

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా ఎఐ పవర్డ్ మానిటర్లను ఆవిష్కరించినట్లు తెలిపింది. కొత్త ఒడిస్సెరు ఎల్‌ఇడి జి6 గేమింగ్ మానిటర్లను కొత్త రక్షణ టెక్నాల జీతో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. పని ప్రదేశాల్లో ఇవి మరింత సామర్థ్యంగా పని చేస్తాయని సామ్‌సంగ్ పేర్కొంది.




ఒడిస్సెరు జి6 మోడల్ ధరను రూ.92,399గా, స్మార్ట్ మానిటర్ ధరను రూ.15,399గా, ఫినిటీ మానిటర్ల ధరను రూ.21,449గా నిర్ణయించింది.

# ఐపిఒకు బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్

బజాజ్ ఫైనాన్స్‌కు చెందిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రావడానికి సెబీకి దరఖాస్తు చేసుకున్నట్లు శనివారం ప్రకటించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.7,000 కోట్లు సమీకరించాలని నిర్దేశించుకుంది. ఇందులో రూ.4 వేల కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది. అదే విధంగా మాతృసంస్థ బజాజ్ ఫైనాన్స్‌కు చెందిన రూ.3 వేల కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనుంది. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం.. అప్పర్ లేయర్ కలిగిన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు 2025 నాటికి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ కావాలి. ఇప్పటికే ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ఇండియా షెల్టర్ ఫైనాన్స్ సంస్థలు ఎక్స్చేంజీల్లో లిస్టింగ్ అయ్యాయి. ఈ క్రమంలోనే బజాజ్ హౌసింగ్ ఐపిఒకు రెడీ అవుతోంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను భవిష్యత్తు మూలధన అవసరాలకు ఉపయోగించనుంది. బజాజ్ ఫైనాన్స్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,731 కోట్ల నికర లాభాలను సాధించింది.


## బిజినెస్ వాయిస్

### సెన్సెక్స్‌కు
# 1600 పాయింట్ల లాభం




వరుసగా మూడో రోజూ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. కొనుగోళ్ల మద్దతుతో శుక్రవారం బిఎస్ఇ సెన్సెక్స్ 1619 పాయింట్ల లాభంతో 76,693కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 469 పాయింట్ల లాభంతో 23,290 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30లో మహీంద్రా అండ్ మహీంద్రా, విప్రో, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టాటా స్టీల్ షేర్లు అధికంగా లాభపడిన వాటలో ఉన్నాయి.

### నీటి సంరక్షణపై స్మార్టర్
# హోమ్స్ ప్రచారం



నీటి కొరత, పరిరక్షణ గురించి అవగాహన క్యాంపెయిన్లు నిర్వహిస్తున్నట్లు స్మార్ట్ వాటర్ మీటరింగ్ సొల్యూషన్స్ సంస్థ స్మార్టర్ హోమ్స్ తెలిపింది. నీటి సంరక్షణ ఆవశ్యకతను తెలుపుతూ "సమ్మర్ ఆఫ్ సస్టైనబిలిటీ 2024 -వాటర్ వైజ్ కమ్యూనిటీస్" ప్రారంభిస్తున్నట్లు స్మార్టర్ హోమ్స్ సిఒఒ జితేందర్ తిర్వాణి పేర్కొన్నారు. ఈ ప్రచారం ద్వారా నీటి సంరక్షణ పట్ల సమాజ ప్రమేయం, సామూహిక బాధ్యత భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు షాక్



కొత్తగా తెచ్చిన జిఎస్‌టి నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో ఆడే ప్రతి గేమ్‌కు అంటే రమ్మీ సర్కిల్, డ్రీమ్ వంటి ఆన్‌లైన్ గేమ్స్ పై పందెం వేసినా ప్రతి పైసా పైనా కూడా పన్ను చెల్లించాల్సి ఉంటుందంట. తాజాగా, జిఎస్‌టి నిబంధనల ప్రకారం జారీ చేసిన ప్రీ షోకాజ్ నోటీసు ఇప్పడు అమలులోకి వస్తున్నాయి. వీటికి సంబంధించిన మరికొన్ని నోటీసులు త్వరలో ముందుకు రానున్నాయి. అవి మొత్తం ఒక లక్ష కోట్లు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఒక కంపెనీకి ఇచ్చిన గరిష్ట పన్ను నోటీసు ఇదే..

ప్రస్తుతం ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలపై ఆదాయపు పన్ను శాఖల కన్ను పడింది. అందుకే, నోటీసుల వేట మొదలుపెట్టింది. తాజాగా, డ్రీమ్ 11కి 25 వేల కోట్లు చెల్లించాలంటూ నోటీసులు అందాయి. కొత్త నిబంధనాల ప్రకారమే ఈ నోటీసులు అందాయి. వెయ్యి కోట్ల టర్నోవర్ ఉన్నాఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలపై ఆదాయపు పన్నుశాఖ దాడులు నిర్వహిస్తుంది. ఇప్పటివరకూ చేసినా దాడుల్లో సుమారు రూ.55,000 కోట్లను ఆదాయశాఖ వసూలు చేసింది. పన్నులు చెల్లించని కంపెనీలకు ముందస్తుగా నోటీసులు జారీ చేసింది. అయినా పట్టించుకోని వారిపై ఆదాయపు పన్నుశాఖ దాడులు నిర్వహించింది. ఇందులో భాగంగానే భారత క్రికెట్ జట్టు అడ్వర్టైజింగ్ పార్టనర్ డ్రీమ్ 11'కి రూ. 25,000 కోట్లు చెల్లించాలంటూ నోటీసులు అందాయి. దేశ చరిత్రలో ఒక కంపెనీకి ఇచ్చిన అత్యంత గరిష్ట పన్ను నోటీసు ఇదేనని విశ్లేషకులు అంటున్నారు. ఏఏ కంపెనీలకు ఎంత పన్ను నోటీసులు అనే విషయాన్ని ఓసారి పరిశీలిస్తే.. ఇందులో భాగంగానే కొన్ని కంపెనీలకు పదివేల కోట్ల చొప్పున జీఎస్టీ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ ముంబై కార్యాలయం గత శుక్రవారం ఈ మొత్తానికి నోటీసు జారీ చేసింది. వీటి విలువ దాదాపు 55000 కోట్లు కావడం విశేషం. ఇంకా ఇందులో మిగిలిన కంపెనీల గురించి చూస్తే 'డ్రీమ్ 11'కి రూ.25000 కోట్లు, 'రమ్మీ సర్కిల్', 'మై 11 సర్కిల్' తదితర సంస్థలకు చెందిన 'ప్లే గేమ్స్ 24ల7'కి రూ.20000 కోట్లు. మరికొద్ది రోజుల్లో బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ కార్యాలయాల నుంచి కూడా నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆ తర్వాత జారీ చేసిన పన్ను నోటీసుల మొత్తం రూ. 1 లక్ష కోట్లు దాటవచ్చని అంచనా వేస్తున్నారు. పన్ను విషయంలో తుది నోటీసుకు ముందు పన్ను శాఖ ముందస్తు నోటీసు జారీ చేస్తుంది. ఇందుకు సంబంధించి ఆయా సంస్థల నుంచి సమాచారం సేకరించి వారితో చర్చలు నిర్వహిస్తారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోతే తుది నోటీసు జారీ చేస్తారు. అనవసరంగా కోర్టుకు హాజరుకాకుండా ఉండేందుకు ఈ ముందస్తు నోటీసు ఇస్తారు. మరోవైపు కంపెనీ నోటీసును సవాలు చేస్తూ డ్రీమ్ 11 బాంబే హైకోర్టును ఆశ్రయించింది.

**పందెం మొత్తంపై పన్ను..**

జిఎస్‌టి ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ బోర్డ్ ఇటీవలి తీసుకున్న నిర్ణయం ప్రకారం, ఆన్‌లైన్ గేమ్‌లో గెలిచిన మొత్తంపై మాత్రమే కాకుండా పందెం మొత్తంపై కూడా 28 శాతం జిఎస్‌టి విధించనున్నారు. ఈ నిర్ణయానికి అనుగుణంగా ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు ఇప్పటివరకు జరిగిన బెట్టింగ్‌ల ఆధారంగా ప్రీ-షోకాజ్ నోటీసు జారీ చేయబడింది. కంపెనీలు స్పందించేందుకు ఆయా కంపెనీలకు వారం రోజుల గడువును కూడా ఇచ్చాయి.

## కల్కి 2898ఏడీ గేమ్ షురూ..




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ దేశ వ్యాప్తంగా ఏ రేంజ్ లో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎలాంటి ప్రమోషన్స్ చేయకపోయిన కూడా వందకోట్లకి పైగా గ్రాస్ కలెక్ట్ చేయగల సత్తా ప్రభాస్ సొంతం. సలార్ మూవీతో తన స్టామినా ఏంటనేది డార్లింగ్ అందరికి చూపించాడు. దేశంలో ఏ హీరోకి లేనంత క్రేజ్, మార్కెట్ ఇప్పుడు ప్రభాస్ కి ఉంది. ఇదిలా ఉంటే ప్రభాస్ హీరోగా తెరకెక్కిన కల్కి 2898ఏడీ మూవీ జూన్ 27న వరల్డ్ వైడ్ గా 22 భాషలలో రిలీజ్ కి సిద్ధం అవుతోంది. భారీ బడ్జెట్ తో వైజయంతీ మూవీస్ నిర్మించిన ఈ చిత్రాన్ని నాగ్ అశ్విన్ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించారు. ఇండియన్ ఫస్ట్ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ మూవీగా కల్కి 2898ఏడీ సిద్ధమవుతోంది. ఇప్పటికే మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ అయిపోయాయి. వరల్డ్ మార్కెట్ కి కల్కి షేక్ చేస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. భారీ మల్టీ స్టారర్ చిత్రంగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకి రానుంది. ఈ కారణంగా తెలుగుతో పాటు మిగిలిన భాషలలో కూడా సినిమాపై భారీ హైప్ నెలకొని ఉంది. ఇప్పటికే ఓవర్సీస్ లో కల్కి 2898ఏడీ మూవీ బుకింగ్స్ కి చాలా థియేటర్స్ లో మొదలు పెట్టారంట. అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారానే ఇప్పటి వరకు 1.2 కోట్ల గ్రాస్ ఓవర్సీస్ లో కలెక్ట్ అయ్యిందంట. ఇది ఒక రికార్డ్ అనే మాట వినిపిస్తోంది. ఈ నెల 10న మూవీ ట్రైలర్ ని రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ ట్రైలర్ రిలీజ్ తర్వాత సినిమాపై మరింత హైప్ క్రియేట్ అవుతుందని భావిస్తున్నారు. సినిమాలో దీపికా పదుకునే హీరోయిన్ గా నటించింది, అలాగే దిశా పటాని కూడా సెకండ్ హీరోయిన్ గా కనిపించబోతోంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమితాబచ్చన్, యూనివర్సల్ యాక్టర్ కమల్ హాసన్ ఈ చిత్రంలో కీలక పాత్రలలో కనిపించబోతున్నారు. ఇండియన్ మైథాలజీ బేస్ చేసుకొని ఈ చిత్ర కథని నాగ్ అశ్విన్ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. విజువల్ వండర్ గా సరికొత్త ప్రపంచాన్ని మూవీలో చూడబోతున్నామని ఇప్పటికే క్లారిటీ వచ్చింది.

## క్లీవేజ్ అందాల శిల్పం



మహేష్ బాబు నటించిన '1 నేనొక్కడినే' సినిమాలో ప్రత్యేక పాటలో నటించిన ముద్దుగుమ్మ సోఫి చౌదరి. ఈ అమ్మడు ఆ తర్వాత టాలీవుడ్ లో కనిపించలేదు. కానీ బాలీవుడ్ లో మాత్రం బిజీ బిజీగా సినిమాలు, ఇతర మార్గాల ద్వారా సందడి చేస్తూనే ఉంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే అందాల జాతర కి నెటిజన్స్ ఎప్పటికప్పుడు ఫిదా అవుతూనే ఉంటారు. తాజాగా మరోసారి ఈ అమ్మడి యొక్క అందాల జాతర ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందాల ప్రదర్శన చేయడం మొదటి సారి అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు. సముద్రంపై ప్రయాణం చేస్తూ వైట్ డ్రెస్ లో క్లీవేజ్ అందాలను షేర్ చేయడం ద్వారా ఈ అమ్మడు నెటిజన్స్ దృష్టిని ఆకర్షించింది. ఇంతటి అందంకు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే అన్నట్లుగా నెటిజన్స్ మరియు మీడియా జనాలు మాట్లాడుకోవడంతో ఈ ఫోటోలు వైరల్ అయ్యాయి. నాలుగు పదుల వయసు దాటినా కూడా ఈ అమ్మడి అందం ఆహా అనిపిస్తుంది అంటే ఏ స్థాయిలో ఈమె అందాల ప్రదర్శన చేస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముందు ముందు సీనియర్ హీరోలకు ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ అయ్యేనా అంటూ అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. షాదీ నెం.1 తో ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకున్న ఈ అమ్మడు ఆ తర్వాత అనేక సినిమాలు చేసింది. అయితే ఎక్కువగా ఈ అమ్మడు ఐటెం సాంగ్స్ చేడయం తో పాటు, ముఖ్య పాత్రల్లో నటించేందుకు డేట్లు కేటాయించింది అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్.

## ఔరంగజేబ్‌గా రానా !



టాలీవుడ్ హల్క్ రానా.. ఫుల్ లెంగ్త్ హీరోగా కనిపించి చాలా నెలలు అవుతోంది. టాలీవుడ్ యంగ్ హీరో రానాకు మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. దివంగత నిర్మాత రామానాయుడు దగ్గుబాటి మనవడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన రానా.. తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. లీడర్ మూవీతో హీరోగా మారి.. ఆ తర్వాత పలు వైవిధ్యమైన సినిమాలతో సినీ ప్రియులను మెప్పించారు. నేను నా రాక్షసి, కృష్ణం వందే జగద్గురుం, రుద్రమదేవి, బాహుబలి తదితర చిత్రాలతో సందడి చేశారు. అయితే టాలీవుడ్ హల్క్ రానా.. ఫుల్ లెంగ్త్ హీరోగా కనిపించి చాలా నెలలు అవుతోంది. పలు హీరోల చిత్రాల్లో గెస్ట్ రోల్స్ లోనే కనిపిస్తున్నారు. గత ఏడాది రానా నాయుడు వెబ్ సిరీస్ లో నటించారు. బాబాయ్ విక్టరీ వెంకటేష్ తో కలిసి అదరగొట్టేశారు. ఇప్పుడు ఆ సిరీస్ సీక్వెల్ లో యాక్ట్ చేస్తూ బిజీగా ఉన్నారు. దీంతోపాటు నిన్ననే విడుదలైన నవదీప్ లవ్ మౌళి సినిమాలో అఘోరగా కనిపించారు రానా దగ్గుబాటి. లవ్ మౌళి సినిమాలో రానా అఘోర రోల్ లో అదరగొట్టేశారని మూవీ చూసిన నెటిజన్లు తెలిపారు. ఆయన క్యారెక్టర్ భయపెడుతుందని కూడా చెప్పారు. నవదీప్, రానా మంచి ఫ్రెండ్స్.. అందుకే ఆయన గెస్ట్ రోల్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు నెట్టింట రానా అప్ కమింగ్ మూవీ కోసం చర్చ సాగుతోంది. బాలీవుడ్ డైరెక్టర్ అమిత్ రాయ్ తెరకెక్కించనున్న పీరియాడిక్ చిత్రంలో రానా నటించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. వాకావో ఫిల్మ్స్ తో కలిసి టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ సినిమాను నిర్మించనున్నట్లు సమాచారం. 2024 చివర్లలో ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. స్టార్ హీరో షాహిద్ కపూర్ ఛత్రపతి శివాజీ పాత్రలో నటించనున్న ఈ మూవీలో రానా ఔరంగజేబ్ గా కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. ఇప్పటికే మేకర్స్ రానాను సంప్రదించగా.. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు స్క్రిప్ట్ పూర్తి చేసుకుని ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే రానా నాయుడు సీక్వెల్ షూటింగ్ పూర్తయిన తర్వాత రానా.. డైరెక్టర్ తేజతో కలిసి వర్క్ చేయనున్నట్లు సమాచారం. అందుకు ఇప్పటికే అంతా సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. మరి రానా.. ఔరంగజేబ్ గా కనిపించనున్న సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుందో? బాక్సాఫీస్ వద్ద ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.

క్రీడా వాయిస్

## టీమిండియాకు భారీ 'గాయం'



టీ20 ప్రపంచకప్ లో భాగంగా పాకిస్థాన్ తో టీమిండియా ఆదివారం తలపడనుంది. అమెరికాలోని న్యూయార్క్ లో జరిగే ఈ మ్యాచ్ కు అంతా సిద్ధం అయింది. గురువారం జరిగిన మ్యాచ్ లో అమెరికా చేతిలో సూపర్ ఓవర్ పరాజయంతో కుంగిపోయిన పాకిస్థాన్ కు టీమిండియాతో మ్యాచ్ అంటే సవాలే. మొత్తం 7.. గెలిచింది 1 2007 నాటి తొలి టి20 ప్రపంచ కప్ లో లీగ్ దశ, ఫైనల్ సహా మొత్తం ప్రపంచ కప్ లలో పాకిస్థాన్ తో ఏడు మ్యాచ్ లలో టీమిండియా తలపడింది. ఇందులో 2021 లో మాత్రమే భారత జట్టు పాక్ చేతిలో ఓడిపోయింది. మిగతా అన్నిసార్లూ ఘన విజయం సాధించింది. 2022లో మెల్ బోర్న్ మైదానంలో జరిగిన మ్యాచ్ లో విరాట్ కోహ్లి అద్భుత ఇన్నింగ్స్ తో గెలిపించిన సంగతి అభిమానులకు ఎప్పటికీ చెరిగిపోని గుర్తు. రేపే మ్యాచ్.. టెన్షన్ టెన్షన్ టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ లో కెప్టెన్ రోహిత్ శర్మది బలమైన ముద్ర. అందులోనూ యశస్వి జైశ్వాల్ తో కాకుండా కోహ్లితో కలిసి ఓపెనింగ్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ తో మ్యాచ్ లో రోహిత్ ఆడడం కీలకం. కానీ, ప్రాక్టీస్ సందర్భంగా రోహిత్ గాయపడ్డాడు. శుక్రవారం సాయంత్రం నెట్స్ లో అతడి బొటన వేలికి గాయమైనట్లు తెలిసింది. దీంతో ప్రాక్టీస్ పిచ్ పై బంతి అసాధారణంగా బౌన్స్ అవుతోందని ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అది గాయమా..? ఉద్దేశపూర్వకమా? బుధవారం ఐర్లాండ్ తో మ్యాచ్ లో రోహిత్ శర్మ అర్ధసెంచరీ చేసి మధ్యలో తప్పుకొన్న సంగతి తెలిసిందే. రిటైర్డ్ ఔట్ గా దీనిని పేర్కొన్నప్పటికీ.. రోహిత్ గాయంతో వైదొలగాడా? అన్న సందేహం వస్తోంది. ఏది ఏమైనా.. ఆదివారం నాటి మ్యాచ్ కు రోహిత్ అందుబాటులో ఉంటే టీమిండియా సగం గెలిచేసినట్లే.

## పాక్‌కి షాకిచ్చిన అమెరికా గ్రూప్-ఏ




అమెరికా, కెనడా, ఐర్లాండ్ జట్లపై ఎవరికీ ఏమాత్రం అంచనాలు లేవనే మాటలే ఎక్కువగా వినిపిస్తాయి. అద్భుతం జరిగే ముందు ఎవరూ గుర్తించరు.. జరిగిన తర్వాత గుర్తించాల్సిన అవసరం లేదన్నస్థాయిలో టీ20 వరల్డ్ కప్ లో అమెరికా జట్టు పెర్ఫార్మెన్స్ ఉందనే చెప్పాలి. వాస్తవానికి అమెరికా తొలిసారి టీ20 వరల్డ్ కప్ ఆడుతుంది. అయితే ఫెర్మార్మెన్స్ లో మాత్రం అలా కనిపించడం లేదు.. పాకిస్థాన్ ని సైతం ఓడించి ప్రస్తుతం గ్రూప్ లో టాపర్ గా నిలిచింది. మరొక్క మ్యాచ్ గెలిచిందంటే సూపర్-8లోకి చేరిపోయే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి! అవును... టీ20 వరల్డ్ కప్ లో ఆతిధ్య అమెరికా జట్టు అద్భుతంగా ఆకట్టుకుంటుంది. ఈ టీ 20 వరల్డ్ కప్ లో గ్రూప్ - ఏలో భారత్, పాకిస్థాన్, కెనడా, ఐర్లాండ్‌లతో అమెరికా ఉంది. ఈ క్రమంలో ప్రతీ గ్రూపులోనూ ఒక్కో జట్టూ.. మిగిలిన నాలుగు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఈ క్రమంలోనే గ్రూపులోని ఐదు జట్లలో టాప్ 2 లో నిలిచిన రెండు జట్లు సూపర్ - 8 కు అర్హత సాధిస్తాయి. ఈ నేపథ్యంలో... గ్రూప్ - ఏ లోని ఐదు జట్లను పరిశీలించినవారు ఎవరైనా సూపర్ - 8 కి భారత్, పాకిస్థాన్ వెళ్తాయని ఆలోచించినా తప్పేలేదు! కారణం... ఆ రెండు జట్లూ ఎంత బలమైనవనేది తెలిసిన విషయమే. ఇదే అమయంలో... అమెరికా, కెనడా, ఐర్లాండ్ జట్లపై ఎవరికీ ఏమాత్రం అంచనాలు లేవనే మాటలే ఎక్కువగా వినిపిస్తాయి. అయితే... ఆ అంచనాలను తలకిందులు చేసింది అమెరికా. క్రికెట్ మ్యాచ్ ఫీజు రూ.20 వేలే.. ఇందులో భాగంగా... పాక్ పై సంచలన విజయంతో గ్రూప్-ఏ సమీకరణాలను మార్చేసింది అమెరికా. పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో సూపర్ ఓవర్ తో విజయం సాధించిన అమెరికా... రెండు విజయాలు సాధించినట్లయ్యింది. కాగా.. అమెరికా ఇప్పటికే కెనడాపై గెలిచిన సంగతి తెలిసిందే. ఇలా రెండు మ్యాచ్ లు గెలిచిన అమెరికా.. మిగిలిన రెండు మ్యాచ్ లనూ భారత్, ఐర్లాండ్ పై ఆడాల్సి ఉంది. వీటిలో భారత్ పై ఓడినా.. ఐర్లాండ్ పై గెలిస్తే మాత్రం సూపర్ - 8కి అర్హత సాధించడం తేలికనే చెప్పాలి. ఇదే క్రమంలో ఐర్లాండ్ పై ఓడినా కూడా ఆ జట్టు సూపర్ - 8 అవకాశాలను కొట్టి పారేయలేం. ఇదే సమయంలో... పాక్ ఇంకా భారత్, కెనడా, ఐర్లాండ్ తో ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో భారత్ పై ఓడి మిగిలిన మ్యాచ్ లలో గెలిచినా.. సూపర్ - 8 ఆశలు సజీవంగా ఉండే అవకాశం కష్టమని అంటున్నారు. అంటే... పాకిస్థాన్ పై గెలవడంతో బిగ్ షాకిచ్చిన అమెరికా... భారత్ తో కలిసి గ్రూప్-ఏ నుంచి సూపర్ 8 కి అర్హత సాధించే అవకాశాలు ఉన్నాయన్నమాట.

## కివీస్‌ను ఓడించిన ఆఫ్ఘన్




టీ20 వరల్డ్ కప్2024లో న్యూజిలాండ్‌పై ఆఫ్ఘనిస్థాన్ 84 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఆఫ్ఘాన్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు గుర్బాజ్(56 బంతుల్లో 80, 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), ఇబ్రహీం జద్రాన్(44), అజ్మతుల్లా (22)పరుగులతో రాణించారు. నబీ (0) రషీద్ ఖాన్ (6) కరీం జనత్ (1) గుల్బాదిన్ (0) నజీబుల్లా (1) బ్యాటింగ్ లో విఫలమయ్యారు. అనంతరం 160 పరుగుల లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ కేవలం 75 పరుగులకే ఆలౌట్ అయింది. టీ20 ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌కు ఇది రెండవ అత్యల్ప స్కోరుగా ఉంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో గ్లెన్ ఫిలిప్స్ (18) ఒక్కడే చెప్పుకోదగ్గ ప్రదర్శన చేశాడు. మిగతా బ్యాటర్లంతా ఫిన్ అలెన్ (0), డెవాన్ కాన్వే (8), కేన్ విలియమ్సన్ (9), డారిల్ మిచెల్ (5), మార్క్ చాప్మన్ (4), మైఖేల్ బ్రేస్‌వెల్ (0), మిచెల్ సాంట్నర్ (4), మాట్ హెన్రీ (12), ట్రెంట్ బౌల్ట్(3), లాకీ ఫెర్గూసన్ (2) విఫలమయ్యారు. ఆఫ్ఘాన్ బౌలర్లలో ఫజల్హక్ ఫారూఖీ, రషీద్ ఖాన్ చోరో 4 వికెట్లు పడగొట్టారు. నబీ 2 వికెట్లు తీశాడు. 80 పరుగులు చేసిన రహ్మానుల్లా గుర్బాజ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com